
AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 213 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజీలు : 08, శనివారం 13-09-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,



ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం



జూబ్లీహిల్స్‌లో ఏ సమస్య ఉన్నా పరిష్కరిస్తాం

## దానికి మహారాష్ట్ర అంగీకరించదు




❄తుమ్మిడిహెట్టి నుంచి గ్రావిటీ ద్వారా నీళ్ల తరలింపు సాధ్యం కాదని.. నీళ్లు ఎత్తిపోయాలంటే రెండు చోట్ల లిఫ్టులు అవసరమని మాజీ ఎంపీ వినోద్‌కుమార్ అన్నారు.

❄152 మీటర్ల ఎత్తులో గోదావరి జలాల తరలింపునకు మహారాష్ట్ర అంగీకరించే ప్రసక్తే లేదని అన్నారు.

❄ఏపీ, మహారాష్ట్ర, ఢిల్లీలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నా 152 మీటర్ల ఒప్పందాన్ని సాధించలేకపోయాయని తెలిపారు.

తుమ్మిడిహెట్టి నుంచి గ్రావిటీ ద్వారా నీళ్ల తరలింపు సాధ్యం కాదని.. నీళ్లు ఎత్తిపోయాలంటే రెండు చోట్ల లిఫ్టులు మిగతా 2లో

## 'ఆ నిర్ణయాన్ని చంద్రబాబు సర్కార్ వెనక్కి తీసుకోవాలి'

### చంద్రబాబు కామన్‌మెన్ కాదు.. క్యాపలిస్ట్ మెన్

ప్రభుత్వ మెడికల్ కాలేజీలను చంద్రబాబు ప్రభుత్వం ప్రైవేటుపరం చేస్తోందని మాజీ మంత్రి అమర్‌నాథ్ ఆరోపించారు.

నర్సీపట్నం మెడికల్ కాలేజీ ని ఆయన సందర్శించారు.



ప్రభుత్వ మెడికల్ కాలేజీలను చంద్రబాబు ప్రభుత్వం ప్రైవేటుపరం చేస్తోందని మిగతా 2లో

## ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు

### అమరవీరుల కుటుంబాల సంక్షేమానికి రూ. 5 కోట్లు జమ

జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం సందర్భంగా నివాళులు

గతంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం

సోషల్ మీడియాలో స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం, మిగతా 2లో

## ద్వైపాక్షిక ఒప్పందానికి కృషి



❄భారత్, అమెరికా ప్రజల కోసం ట్రంప్‌తో కలిసి పనిచేస్తా

❄భారత్, అమెరికాలు సహజ భాగస్వామ్య దేశాలు అని ప్రధాని నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు.

భారత్, అమెరికాలు సహజ భాగస్వామ్య దేశాలు అని ప్రధాని నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. ఇరుదేశాల మధ్య మిగతా 2లో

బుల్లెట్ ట్రైన్ నుంచి ఇండస్ట్రియల్ లైన్ వరకు..

రైల్వే విస్తరణపై సీఎం రేవంత్ సమీక్ష

రాష్ట్రంలో పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా చేపట్టాల్సిన ప్రాజెక్టులపై సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో చర్చించారు.

ఈ మేరకు రైల్వే ప్రాజెక్టులపై సీఎం రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్ లో రైల్వే ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

తెలంగాణ ఇండస్ట్రియల్ సెక్టార్ కోసం ప్రత్యేక రైల్వే లైన్ ఉండాలని అధికారులకు సూచించారు.

ఇందుకు భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందరు పోర్టు వరకు గ్రీన్ ఫీల్డ్ హైవేకు అనుసంధానంగా రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి తెలిపారు.

భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా కొత్త రైల్వే లైన్స్ ప్రతిపాదనలను పరిశీలించాలని సీఎం సూచించారు.

శంషాబాద్ నుంచి చెన్నై వరకు బుల్లెట్ ట్రైన్ కోసం కొత్తగా రైల్వే కనెక్టివిటీ అంశాన్ని పరిశీలించాలని సీఎం తెలిపారు.

ప్రస్తుతం ఉన్న రైల్వే లైన్‌తో పోలిస్తే కొత్త లైన్‌తో దూరం కూడా తగ్గుతుందని తెలిపారు

ఈ సమావేశంలో ఎంపీ కడియం కావ్య, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, టీ ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రటరీ వికాస్ రాజ్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాస రాజు, ఫైనాన్స్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## హైస్పీడ్ రైల్వే ప్రాజెక్టులపై సీఎం రేవంత్‌రెడ్డి స్పెషల్ ఫోకస్

- గాంధీ సరోవర్‌కు 'రక్షణ' భూములివ్వండి
- రాజ్‌నాథ్ సింగ్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి
- మూసీ, ఈసా నదుల సంగమ స్థలిలో ప్రాజెక్టు చేపట్టనున్నట్లు వెల్లడి
- రీజనల్ రింగ్ రైల్ ఆవశ్యకతను అధికారులకు సీఎం వివరించారు.



రాష్ట్రంలో పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా చేపట్టాల్సిన ప్రాజెక్టులపై సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో చర్చించారు. ఈ మేరకు రైల్వే ప్రాజెక్టులపై సీఎం రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్ లో మిగతా 2లో

## గ్రూప్ -1 విషయంలో బీఆర్ఎస్ విధానాలే కాంగ్రెస్ పాటిస్తుంది

జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తారు.. అమలు చేయరు: రామచందర్‌రావు

'పార్టీలో ఇంకా 650 పోస్టులున్నాయ్'.. రాజాసింగ్‌కు రాంచందర్ రావు కౌంటర్

ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌తో ఇండియా కూటమిలో ఐక్యత లేదని స్పష్టమైందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.



హైదరాబాద్: ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌తో ఇండియా కూటమిలో ఐక్యత లేదని స్పష్టమైందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. "తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రొఫెసర్లకు జీతాలు రావడం లేదు. యూనివర్సిటీ హాస్టళ్లు అధ్వానంగా తయారయ్యాయి. మిగతా 2లో

## 'భారత్ మీద 100 శాతం టారిఫ్‌లు విధించండి'

ఇప్పటి వరకు కూడా మోదీ నా చిరకాల మిత్రుడు..

త్వరలోనే చర్చల ద్వారా ఇరు దేశాల మధ్య నెలకొన్న వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గి..ఇరు దేశాలకు ఆమోదయోగ్యం అయిన నిర్ణయం వెలువడే అవకాశం ఉందని ప్రకటించి... భారత్‌పై తన వైఖరిని వెల్లడించారు



భారత్ మీద ట్రంప్ వైఖరి గంటకో విధంగా మారుతుంది. ఇప్పటి వరకు కూడా మోదీ నా చిరకాల మిత్రుడు.. త్వరలోనే చర్చల ద్వారా మిగతా 2లో

## ఆయన అహంకారం వల్లే ఓడాము

బైడెన్ రెండోసారి పోటీ చేయడం అవివేకమన్న కమలా హారిస్

అది ఆయన వ్యక్తిగత అహంకారంతో తీసుకున్న నిర్ణయమని ఆరోపణ

'107 డేస్' పేరుతో రాసిన తన ఆత్మకథలో సంచలన విషయాల వెల్లడి



అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్‌పై మాజీ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ సంచలన ఆరోపణలు చేశారు. 2024 అధ్యక్ష ఎన్నికల్లో ఆయన మళ్లీ పోటీ చేయాలని తీసుకున్న నిర్ణయం అత్యంత బాధ్యతారహితమైనదని, అది దేశ సేవ కన్నా ఆయన వ్యక్తిగత అహంకారం, ఆశయం వల్ల మిగతా 2లో

## త్వరలో కాకాణి భూదోపిడీని బయటపెడతా



❖రోజులు పోలీసులకు దొరక్కుండా అజ్ఞాతంలో ఉన్న వ్యక్తిని జగన్ జిల్లా అధ్యక్షుడిని చేశారు

❖మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై ఎమ్మెల్యే సోమిరెడ్డి ఫైర్

❖సాగరమాల పనుల్లో అవినీతి ఆరోపణలను ఖండన మిగతా 2లో

నేపాల్ నుంచి ఏపీ వాసుల తరలింపు..

ఉత్తరాంధ్ర వారే ఎక్కువమంది

జగన్మోహనరెడ్డికి పీపీపీకి, ప్రైవేటీకరణకు మధ్య తేడా తెలియదన్న మంత్రి నారా లోకేశ్

వైద్య కళాశాలలకు వైసీపీ ప్రభుత్వం పునాదులైనా వేయలేదన్న మంత్రి లోకేశ్

వైద్య కళాశాలల అభివృద్ధికి పీపీపీ విధానాన్ని అమలు చేస్తున్నామన్న లోకేశ్

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మీడియా సమావేశంలో కూటమి ప్రభుత్వంపై చేసిన విమర్శలపై మంత్రి నారా లోకేష్ తీవ్రంగా స్పందించారు.

జగన్మోహన్ రెడ్డికి పీపీపీ (ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం), ప్రైవేటీకరణ మధ్య వ్యత్యాసం కూడా తెలియదని ఎద్దేవా చేశారు.

సచివాలయంలో ఆయన మీడియాతో ముచ్చటించారు.

వైద్య కళాశాలల అభివృద్ధి కోసం తాము ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య (పీపీపీ) విధానాన్ని అమలు చేయనున్నట్లు స్పష్టం చేశారు.


## మంత్రి లోకేశ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న 'ఆపరేషన్ నేపాల్'

- నేపాల్ లో మొత్తం 217 మంది ఏపీ వాసులు
- 12 మందితో యూపీ రానున్న తొలివిమానం
- లక్నో నుంచి హైదరాబాద్ వచ్చేలా ఏర్పాట్లు

అమరావతి: వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మీడియా సమావేశంలో కూటమి ప్రభుత్వంపై మిగతా 2లో



## ఏపీ లిక్కర్ స్కామ్ కేసు: కోర్టులో చెవిరెడ్డికి మరోసారి చుక్కెదురు



- చెవిరెడ్డి బెయిల్ పిటిషన్ ను తిరస్కరించిన విజయవాడ ఏసీబీ కోర్టు
- కేసులో చెవిరెడ్డి పాత్ర కీలకమని కోర్టులో వాదనలు వినిపించిన ప్రభుత్వ న్యాయవాది
- బెయిల్ మంజూరు చేస్తే దర్యాప్తుపై ప్రభావం చూపే అవకాశం ఉందన్న ప్రభుత్వ న్యాయవాది
- ప్రభుత్వ న్యాయవాది వాదనలు పరిగణనలోకి తీసుకున్న ఏసీబీ కోర్టు మిగతా 2లో

# ప్రభుత్వవైఫల్యాలపై నిరంతరం పోరాటం

వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరి బాబు



**శంఖవరం సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల తరుపున నిరంతరం పోరాటాలు చేస్తుందని పోరాటం చేస్తుందని వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. ధర్మవరంలో వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరి బాబు పర్యటించి వైసీపీ నాయకులును, కార్యకర్తలను కలిశారు. గ్రామానికి చెందిన కడారి వీరబాబు ఇటీవల కాలంలో అనారోగ్యంతో బాధపడడంతో గిరిబాబు పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన బచ్చు రాంబాబు భార్య ఇటీవల కాలంలో కాలు శస్త్ర చేయించుకోవడంతో మన కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యకర్తలను ఉద్దేశించి గిరిబాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో రైతులకు సరిపడినంత యూరియా లేకపోయినప్పటికీ యూరియా సరిపడినంత ఉందని ప్రజలకు ప్రచారం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు ఆదేశాలు జారీ చేస్తే అధికారులు తగినంత యూరియా రైతులకు సరఫరా చేస్తున్నమని ప్రచారం చేసుకొని రైతులను మోసం చేస్తున్నారని ప్రభుత్వం తీరు పై ధ్వజమెత్తారు. రైతుల సంక్షేమం కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రామిశెట్టి నాని, జువ్వల బాబులు, బొల్లు చిట్టీబాబు, మచ్చకర్ల దాసు, రాపా గుర్రాజు, సానా తాతీలు తదితరులు పాల్గొన్నారు.

# కాట్రేనికోన టీడీపీ మండల అధ్యక్షుడిగా చెల్లి సురేష్



**కాట్రేనికోన సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** కష్టపడి పనిచేసే వారికి తెలుగుదేశం పార్టీ లో గుర్తింపు ఎప్పుడూ ఉంటుందని, ఎందరో అట్టడుగున ఉన్న వారిని ఉత్తమ నాయకులుగా తీర్చిదిద్ది దేశానికి అందించిన ఘనత తెలుగుదేశం పార్టీ దన్నారు ముమ్మిడివరం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు. కాట్రేనికోన గ్రంధి నాగేశ్వరరావు కళ్యాణ మండపంలో టీడీపీ సీనియర్ నాయకుడు నడింపల్లి సుబ్బరాజు అధ్యక్షతన జరిగిన మండల టీడీపీ పార్టీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కాట్రేనికోన మండల పార్టీ అధ్యక్షుడి గా చెయ్యేరు సర్పంచ్ చెల్లి సురేష్, కార్యదర్శి గా శివ శంకర్ ఇతర కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం గావించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ కార్యకర్తను సమన్వయం చేసుకుంటూ పార్టీ ని ముందుకు తీసుకువెళ్లాలని నూతన కార్యవర్గానికి సూచించారు. అనంతరం పార్టీ మండల అధ్యక్షుడు చెల్లి సురేష్ మాట్లాడుతూ పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటూ అధిష్టానం ఆదేశాలు పాటిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని సురేష్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద పార్టీ సీనియర్ నాయకులు నాగిడి నాగేశ్వరరావు, గుత్తుల సాయి, చెల్లి అశోక్, గొలకోటి దొరబాబు, ఆకాశం శ్రీనివాస్, విత్తనాల బుజ్జి, త్సవటపల్లి నాగేంద్రరావు, త్సవటపల్లి శ్రీను, కృష్ణంరాజు, సొసైటీల అధ్యక్షులు, నీటి సంఘం ప్రెసిడెంట్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలను తప్పక అమలు చేయాలి

రాజీవ్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ వ్యవస్థాపకులు కోలా ప్రసాదరావు,




**రాజమహేంద్రవరం సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** అన్ని రంగాల్లో కార్మికుల చట్టాలను తు.చ. తప్పకుండా అమలు చేయాలని రాజీవ్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ వ్యవస్థాపకులు కోలా ప్రసాదరావు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....గత ప్రభుత్వం ఏ కార్మిక సంఘాలకు తెలియకుండా గుట్టుచప్పుడు గా 2016లో జీవో 27 ను ఇచ్చిందన్నారు. ఈ జీవో వల్ల సంఘటిత, అసంఘటిత కార్మికులకు పనికి తగ్గ వేతనం లభించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జీవోను తక్షణమే రద్దు చేయాలని న్యాయ పోరాటానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అలాగే ఈ చట్టాలపై పార్లమెంటు సమావేశాల్లో చర్చించాలని, ఇందుకోసం ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కోరారు. కార్మికులకు తక్షణమే పనికి తగ్గ వేతనం చెల్లించాలని కోరారు. అనంతరం ఆర్.ఎన్.టి.యు.సి జిల్లా అధ్యక్షుడు గా తురాల శ్రీనివాస్ యాదవ్, నగర అధ్యక్షుడు గా తులపర్తి అనిల్ లను నియమిస్తూ నియామక పత్రాలను అందజేశారు.

# యానాదుల కుటుంబానికి ఆధార్ కార్డులు అందజేసిన

రాష్ట్ర అధ్యక్షులు యందేటి వెంకటసుబ్బయ్య బాపట్ల జిల్లా అధ్యక్షులు చౌటూరి రమేష్



**చెరుకుపల్లి సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని ఆరుంబాకాలో రోడ్డు పక్కన జీవనం కొనసాగిస్తున్న యానాదులు కొమరగిరి సుబ్బారావు కుటుంబానికి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి గారి సహకారంతో ఆధార్ కార్డులు అందజేసిన యానాదుల యూత్ ఫెడరేషన్ గత నెలలో యానాదులు యూత్ ఫెడరేషన్ బాపట్ల జిల్లా అధ్యక్షులు చౌటూరి రమేష్ చెట్టు కింద జీవిస్తున్న కొమరగిరి సుబ్బారావు కుటుంబానికి ఆధార్ కార్డులు కూడా లేకుండా దీనమైన జీవనం కొనసాగిస్తున్న పిల్లలకు స్కూలుకు వెళ్లేందుకు సముఖంగా ఉన్న ఆధార్ లేక వెళ్ళలేని స్థితి అని తెలుసుకొని విషయం మీడియా దృష్టికి తీసుకువెళ్లగా కలెక్టర్ గారు చూసి వెంటనే స్పెషల్ డ్రైవ్ ద్వారా ఆధార్ ఎన్రోల్మెంట్ కార్యక్రమం ద్వారా వారి కుటుంబానికి ఆధర్ ఇవ్వాలని అధికారులను ఆదేశం జారీ చేయడం జరిగినది అలాగే జిల్లాలో ఆధార్ రేషన్ జాబ్ హెల్త్ కార్డులు అందించే విధముగా స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం చేపట్టిన జిల్లా కలెక్టర్ వెంకట మురళి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు ఈరోజు యానాదుల యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వారికి ఆధార్ కార్డులు స్వయంగా అందజేయడం జరిగినది కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు యందేటి వెంకటసుబ్బయ్య జిల్లా అధ్యక్షులు చౌటురి రమేష్ చెరుకుపల్లి మండలం ఎంఈఓ నవీన్ బాపూజీ మాస్టారు నాగపుష్పజ రసం శెట్టి నాగ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# కొడుకు చేతిలో తల్లి హతం వైబి పట్నంలో దారుణం



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల వైబి పట్నం గ్రామానికి చెందిన చిటికెల రామ్మూర్తి నాయుడు తన తల్లి అయిన చిటికెల మంగ మంచంపై నిద్రిస్తున్న సమయంలో మంచం పై నుండి క్రిందకు లాగి ప్రక్కనే ఉన్న పూల కుండీతో మంగ తలపై బలంగా కొట్టగా దీంతో తల్లిమంగ అక్కడికక్కడే మృతి చెందింది అంతేకాకుండా తన తల్లి మెడలో ఉన్న బంగారం పుస్తెలతాడు ను తీసుకుపోయాడు అన్న విషయం తెలుసుకున్న డి.ఎస్.పి శ్రీనివాసరావు శుక్రవారం ఉదయం సంఘటన స్థలంలో మృతదేహాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు మృతురాలు భర్త నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నామని డిఎస్పి తెలిపారు ఈ కార్యక్రమంలో నాతవరం పోలీస్ స్టేషన్ ఎస్ఐ సిహెచ్ భీమరాజు పోలీస్ సిబ్బంది ఉన్నారు

# ఎమ్మెల్యే చేతులు మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ కార్యక్రమం.



**కాట్రేనికోన సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వం ఏర్పడిన తరువాత సంవత్సర కాలంలో లక్ష కోట్ల సంక్షేమ కార్యక్రమాలు అమలు దేశంలో మన రాష్టంలోనే జరిగిందని ముమ్మిడివరం ఎంఎల్ఎ, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు పేర్కొన్నారు... కాట్రేనికోన మండలంలో 35 మంది లబ్దిదారులకు మంజూరి అయిన రూ. 16 లక్షల 60 వేలు విలువైన ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను పంపిణీచేశారు.. అలానే రూ. 52 లక్షలతో నిర్మించనున్న అన్న క్యాంటిన్ భవన నిర్మాణానికి భూమి పూజ చేసారు... ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ గత వైకాపా పాలనలో అన్ని రంగాలలో విచ్చిన్నమయిన రాష్ట్రాన్ని అగ్ర స్థానంలో నిలబెట్టడానికి కేంద్రం సహకారంతో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు నిరంతరం కృషి చేస్తున్నారు.. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# కొనాపురం రోడ్డు నిర్మాణ పనులకు అధికారులు పాటించుకోరా...?





పూర్తిగా రోడ్డు శిధిల వ్యవస్థకు చేరింది

అల్లూరి జిల్లా కలెక్టర్ స్పందించి రోడ్డు నిర్మాణ పనులు చర్యలు తీసుకోవాలి...?

గ్రామస్తులు జిల్లా కలెక్టర్ గారికి విజ్ఞప్తి..

**అల్లూరి జిల్లా అనంతగిరి సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం కోనాపురం పంచాయితీ గ్రామం లో 10 గ్రామ లు ఉన్నాయి పంచాయతికి అనుకొని నాలుగు గ్రామ పంచాయతీలు ఈ రహదారిపై నిత్యం రాకపోకల వాహన చోదకులు శృంగారపు కోట విజయనగరం విశాఖపట్నం ఇటు అరకు ఒరిస్సా నుండి హాస్పటల్ కు రాకపోకలు ఈ రహదారి వైపు నిత్యం ప్రయాణిస్తూ ఉంటారు, బొర్రా గేటు వలస నుండి లోతేరు పంచాయతీ తోట వలస జంక్షన్ వరకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో ఈ ఒక రహదారి నిర్మించడం జరిగింది, కానీ ఆనాటి నుండి నేటికీ వరకు 25 వ సంవత్సరాలు గడిచిన కోనాపురం పంచాయతీలలో గత వారం రోజులు అతి భారీ వర్షం రావడం తో రోడ్డు పూర్తిగా శిధిల వ్యవస్థకు చేరినప్పటికీ ప్రజా ప్రతినిధులు అధికారులు మారిన మా ఒక గ్రామ పంచాయతీ తీరు మారలేదు ఎందుకంటే మా గ్రామ పంచాయతీ వాసులు అధికారులు గానీ ప్రజా ప్రతినిధులుగాని ఒక అడవి జంతువుల కన్నా హీనంగా గ్రామ ప్రజలకు చూస్తున్నారు,అని పంచాయతీ ప్రజలు అధికారులకు ప్రజా ప్రతినిధులకు ఆవేదన వ్యక్తం చేశారు, అలాగే కోనాపురం గ్రామపంచాయతీ గిరిజన ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు బ్రతుకు ఇప్పటికీ మారలేదు.కనీసం మాకు రోడ్డు సౌకర్యం గానీ వంతెన శిధిల వ్యవస్థకు చేరినప్పటికీ మరమ్మతు చేయకపోవడం చాలా బాధాకరం ఎనో సార్లు అధికారులకు గాని ఇటు రాజకీయ నాయకులకు గాని వినతి పత్రం రూపంలో ఇవ్వటమే కాకుండా నిరసనలు, ధర్నాలు చేసిన మాపై ప్రభుత్వా అధికారులకు మమకారం లేకుండా పోయింది.అలానే ఎన్ని మార్లు వినతి పత్రం అధికారులు ప్రజా ప్రతినిధులు వినతి పత్రం స్వీకరించి ఆ తర్వాత మాములుగా మాకు విడిచి పెడుతున్నారు.మ గ్రామ సమస్య పరిరిస్కారించడంలో ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు విఫలం అయితే ఎందుకు అధికారులు ఉండాలి.ఎందుకు ప్రజా ప్రతినిధులు ఎందుకు ఉండాలని గ్రామస్తులు విమర్శించారు.కూటమి ప్రభుత్వం అయినా మ రోడ్డు నిర్మాణ పనులు నిధులు విడుదల చేసి చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరారు, అలాగే ఇప్పటికైనా స్పందించి సమస్య పరిస్కారం చేయాలనీ కోనాపురం గ్రామ పంచాయితీ ఉన్న గ్రామ ప్రజలు కోరుతున్నారు.అలాగే ఎవరికీ ఏమైనా గానీ లేదా ఆరోగ్యం బాగులేకపోయిన గానీ ఆసుపత్రికి తీసుకువెళ్లాలన్నా ఇటు అరకు వ్యాలీ వెళ్లటానికి 26 కిలోమీటర్లు వస్తుంది. శృంగవరపుకోట వెళ్లాలంటే 45 కిలోమీటర్లు వస్తుంది.కావున మాకు బొర్రా గేటువలస నుండి రోడ్డు మరియు వంతెన మారమ్మత్తు చేయాలనీ గ్రామస్తులు కోరారు.ఈ సమస్యపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మా కష్టాలు గుర్తించి మాకు మా గ్రామంలో ఆనుకొని ఉన్న అరకు వ్యాలీ నుండి లోతేరు తోట వలస జంక్షన్ వరకు నిధులు మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# స్టంట్ మాస్టర్ గా రాణిస్తున్న "చొప్పెల్ల కుర్రోడు"



**ఆలమూరు,సెప్టెంబర్ 12(అఖండ భూమి న్యూస్):** చిన్నప్పుడు సినిమాల్లోకి వెళ్లిపోవాలనే సరదా చాలామందికి ఉంటుంది. అందులోనూ గోదావరి జిల్లాల వారికి మరీను. అప్పుడు అంతగా చదువు అబ్బని రోజులు. ఏదో వీధి బడిలో చదువుకు మమా అనిపించేసి తల్లిదండ్రులు ద్వారా వచ్చిన వ్యవసాయ పనులు లేదా ఇటుక బట్టీలలోకి వెళ్లిపోవడం ఆ ఊర్లో జరుగుతూ ఉండేది.ఇటుక బట్టీలకు ప్రసిద్ధి చెందిన ఆ ఊరు ఎందరికో ఉపాధి ఇస్తుంది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జిల్లా ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామానికి చెందిన సుంకర రాంబాబు (రామ్ సుంకర) కూడా బడికి వెళ్లడానికి పేచీ పెట్టేవాడు. ఆ ఊర్లో మూడో తరగతి వరకు చదివి ఆ పక్కన ఉన్న కడియం మండలం దుళ్లలో అయిదు వరకూ చదివాడు. చదువు రాకపోయినా కాని డిష్యూం..డిష్యూం.. అంటూ కరాటే కుంగ్ ఫూ మీద ఆసక్తి చూపేవాడు. అలాగని గ్రామీణ ప్రాంతాల్లో శిక్షణ ఇచ్చే వాళ్ళు దొరికేవారు కాదు. అయినప్పటికీ తన ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాడు. కొన్నాళ్ల తర్వాత రాజమండ్రి పేపర్ మిల్లులో డైలీ కార్మికుడిగా చేరాడు. అప్పుడు అవకాశం దొరికింది... అక్కడ వలీ అనే కుంగ్ ఫూ మాస్టర్ దగ్గర చేరి వీలు దొరికినప్పుడల్లా కసరత్తులు చేసేవాడు. కుంగ్ ఫూ కరాటే లో ఓ స్థాయికి వెళ్ళిపోయారు.చెముడులంక హై స్కూల్ గ్రౌండ్,బడుగువానిలంక గోదావరి ఇసుక తిప్పలు ఇతని కసరత్తులకు ఎన్నుకున్న ప్రదేశాలు.ఆ కుర్రాడు గాల్లో ఎగిరి ఫైటింగ్ లను నేర్చుకుంటుంటే కొందరు నవ్వుకునేవారు... మరికొందరు జాలిపడేవారు...ఇంకొందరు ఏదో సాధించేలా ఉన్నాడే అనుకునేవారు.ఎక్కడ కుంగ్ ఫూ,కరాటే పోటీలు జరిగినా బహుమతి తెచ్చేసేవాడు.కాని ఆ కుర్రాడు లక్ష్యం బహుమతులు కాదు.సినిమాల్లోకి వెళ్ళాలి... ఏదో సాధించాలనే తపన.

**నాలుగేళ్లు తిండికి కరువైంది...**

ఒకరోజు రాజమండ్రిలో రైలెక్కి జనరల్ బోగిలో హైదరాబాదు వెళ్లిపోయాడు. అక్కడ తనకు తెలిసిన వాళ్ళు ఎవరూ లేరు. ఏదో రకంగా స్టంట్ మాస్టర్ దగ్గర చేరాలనే తపనతో మొత్తానికి ఒకరి అడ్రస్ తెలుసుకుని ఆయన దగ్గరికి చేరుకున్నాడు. కత్తిలా ఉన్న ఈ కుర్రోణ్ని ఆయన గారు బాగానే వాడుకున్నారు. సినిమా ఇండస్ట్రీకి పరిచయం చేస్తే పెద్దోడు అయిపోతాడనే ఉద్దేశంతో అలాగే ఇతణ్ని తొక్కి పెట్టి ఉంచాడు. ఆ రోజుల్లో స్టంట్ మెన్‌గా సభ్యత్వం తీసుకుంటే రోజుకు రూ.రెండు వేలు ఇచ్చేవారు. కాని అలాంటి అవకాశం లేకుండా కేవలం రోజుకు రూ.150 ఇస్తూ వాడుకున్నాడు.ఇలా నాలుగేళ్లు గడిచిపోయాయి. అంతా అయోమయం. తినడానికి కూడాలేని పరిస్థితి.అలాగని ఇంటికి వెళ్లే టైపు కాదు.ఏదో రకంగా సినిమాలో తన సత్తా చాటాలనే పట్టుదల బలంగా ఉంది.అవకాశాలు దక్కడం లేదని ఇంటికి వెళ్లిపోతే అవమానం.బంధువులు అధికంగా ఉన్న కుటుంబం. ఆ ఊర్లో సుంకరోళ్లు అంటే ఓ బ్రాండ్ లా ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఒకరోజు అనుకోకుండా తనదైంది. 20 మంది స్టంట్ మెన్లు ఉండగా వారందరిలో ఈ కుర్రోడు గాల్లో ఎగిరి ఫైటింగ్ చేస్తుంటే ఒకరి దృష్టిలో పడ్డాడు.వెంటనే భుజంపై చేయి వేసి ముందుగా సభ్యత్వం ఇప్పించారు.



**స్టంట్ మాన్ గా 457 సినిమాలు**

గోదారోళ్లకు ఏమాత్రం చిన్న అవకాశం వచ్చినా వదులుకోరు అన్నది అందరికీ తెలిసిందే. ఈ కుర్రాడు కూడా అదే చేసి నిరూపించుకున్నాడు. అగ్ర సినీ ప్రముఖుల సినిమాల్లో స్టంట్ మెన్ గా అదరగొట్టేసాడు. ఏకంగా 457 సినిమాల్లో స్టంట్ మెన్‌గా తన ప్రతిభ కనపరిచాడు. సినిమాల్లో యాక్టింగ్ అంత సులువు కాదు ఫైటింగ్ అంటే. చాలా ప్రమాదంతో కూడుకున్నది. హీరో,హీరోయిన్ లకు కూడా డూప్‌లుగా పని చేయాలి.కొన్ని ఫైటింగ్ లలో దెబ్బలు తగులుతాయి. అలాంటి దెబ్బలు ఎన్నో తగిలి తగిలి రాటు తేలిపోయింది మన రాంబాబు శరీరం. చార్మి నటించిన మంత్ర సినిమాలో ఓ ఫైటింగ్ సీన్ లో చార్మీ కి డూప్ చేస్తుంటే పెద్ద ప్రమాదం జరిగింది.అదృష్టవశాత్తు గాయాలతో బయటపడ్డాడు. స్టంట్ మెన్ గా ఎన్ని సినిమాల్లో పనిచేసిన స్థానికంగా మాత్రం గుర్తింపు రాలేదు. ఎందుకంటే వీరు తెర మీద కనబడరు.కనపడతారు కాని వాళ్ళని మనకు తెలియదు.హీరోలే అనుకుంటాము.ఇదో విచిత్రమైన పరిస్థితి. డూప్ అంటే అంతేమరి.

**స్టంట్ మాస్టర్ గా గుర్తింపు**

టాలెంట్ ఉన్నోడికి అవకాశాలు దొరికితే ఏ విధంగా రాణించవచ్చో చూపించాడు ఈ రాంబాబు. కాదు.. కాదు.. "రామ్ సుంకర". సినిమాల్లో గుర్తింపు వస్తే పేర్లు కూడా మారుతాయని మీకు వేరే చెప్పనవసరం లేదు. ఇతని విషయంలో కూడా అదే జరిగింది. రామ్ సుంకర్ గా ఇప్పటి వరకు 226 తెలుగు, తమిళం, కన్నడం, ఒడిశా,హిందీ,బెంగాలీ తదితర భాషల్లో సినిమాలకు ఫైట్ మాస్టర్ గా పనిచేశారు. అందులో అగ్ర హీరోలను, దర్శక, నిర్మాతలను ఆకట్టుకున్నారు. ఫైటింగ్ కంపోజ్ చేయడంలో ఓ బ్రాండ్ గా మారిపోయాడు. సినిమా వేదుకల్లో రామ్ సుంకర గురించి ప్రత్యేకంగా అభినందించడం మొదలుపెట్టారు. ముఖ్యంగా 2011లో మంచు మనోజ్ ఇతనికి ఫైట్ మాస్టర్ గా అవకాశం ఇచ్చారు."నేను మీకు తెలుసా" సినిమాలో ఇతన టాలెంట్ చూసి మనోజ్ ఇతన్ని వ్యక్తిగత ఫైట్ మాస్టర్ గా కొంతకాలం పెట్టుకున్నాడు. ఆ సమయంలోనే బాలకృష్ణ, మనోజ్ లు నటించిన "ఊ కొడతారా..ఉలిక్కి పడతారా.." సినిమా ఈయనకు మంచి గుర్తింపునిచ్చింది. ఈయనకు ఫైట్ మాస్టర్ గా రౌడీ, కరెంటు తీగ, పేపర్ బాయ్, పోటుగాడు, దొంగాట, అర్జున్ రెడ్డి, పలాస వంటి అనేక సినిమాలు గుర్తింపు తెచ్చాయి.

**టాలెంట్ ఉంటే సినిమాల్లో రాణిస్తారు..**

టాలెంట్ ఉన్నవాళ్లు సినిమాలలో రాణిస్తారని అయితే వారికి ఎవరో ఒకరు తోడ్పాటు తప్పనిసరని, ఎవరి సహకారం లేకుండా సినిమా రంగంలోకి వెళ్లాలనుకునే వారెందరో మోసపోయిన సంఘటన చాలా ఉన్నాయని రామ్ సుంకర తెలిపారు. శుక్రవారం చొప్పెల్ల తన స్వగృహం వద్ద ఆయన మాట్లాడుతూ సినిమాల్లో అవకాశాల కోసం చాలామంది వచ్చి ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. తాను పడిన కష్టం ఎవరూ పడకూడదని తన వద్దకు వచ్చిన సుమారు 40 మందికి వివిధ కేటగిరిలలో అవకాశాలు కల్పించినట్లు ఆయన వివరించారు. అలాగే తన సోదరుడు అభిలేష్ సుంకర కూడా మార్షల్ ఆర్ట్స్ లో విశేష ప్రతిభ సాధించడంతో అనేక సినిమాల్లో స్టంట్ మెన్ గా, ఫైట్ మాస్టర్ గా పనిచేశారన్నారు. అలాగే సుంకర బ్రదర్స్ బ్యానర్ పై సినిమాలు కూడా తీస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే దమ్కీ, పగ.. పగ..పగ.. సినిమాలు చిత్రీకరించి విడుదల చేశామన్నారు.గురువారం నుంచి ఆహా లో కూడా వస్తున్నట్లు వివరించారు.

# నాతవరం పిహెచ్సి డాక్టర్ గా బాధ్యతలు చేపట్టిన

డాక్టర్ ప్రసన్న కుమార్



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ ప్రసన్న కుమార్ ఈయన గతంలో సప్పర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహించి బదిలీల్లో భాగంగా శుక్రవారం నాతవరంలో నూతనముగా బాధ్యతలు చేపట్టారు ఈ కార్యక్రమంలో నాతవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు

# కామ్రేడ్ అల్లం నూకరాజు సేవలు మరువలేనివి

రైతు సంఘం జిల్లా అధ్యక్షులు శివలంక కొండలరావు



**కొయ్యూరు అల్లూరి జిల్లా సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** కామ్రేడ్ మాజీ సర్పంచ్ అల్లం నూకరాజు భారత కమ్యూనిస్టు పార్టీకి ఈ ప్రాంత ప్రజలకు చేసిన సేవలు వెలకట్టలేని వని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు శివలంక కొండలరావు అన్నారు. శుక్రవారం కొమ్మిక పంచాయతీ కర్ణిక పాలెం గ్రామంలో నూకరాజు వర్ధంతి కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులు నిర్వహించారు. ముందుగా నూకరాజు చిత్రపటానికి కుటుంబ సభ్యులు పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న శివలింగ కొండలరావు మాట్లాడుతూ పేద గిరిజన ప్రజలు సమస్యల పరిష్కరించడంలో అల్లం నూకరాజు ఎప్పుడు ముందుండేవారిని కొని ఆడారు. అనేక భూ పోరాటాలు పాల్గొన్న మహోన్నత వ్యక్తి ఉన్నారు. అదేవిధంగా భారత కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని తెలిపారు ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ అల్లూరి జిల్లా కార్యవర్గ సభ్యులు ఇరవాడ దేముడు, మండల సిపి పార్టీ కార్యదర్శి ఉల్లి సూరిబాబు అల్లూరి జిల్లా గిరిజన సమైక్య అధ్యక్షుడు దర్శి సతీష్ పాల్గొన్నారు

# క్రషర్ లో టిప్పర్ దగ్ధం



**జి.మాడుగుల, సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగుల హైవే పనులకోసం అనధికారికంగా పెట్టిన క్రషర్ లో ఒక టిప్పర్ దగ్ధం అయ్యింది. టిప్పర్ ఇంజిన్ వేడెక్కి ఇంజిన్ నుండి మంటలు చెలరేగాయి. దీంతో అక్కడ పనిచేస్తున్న సిబ్బంది అప్రమత్తం అయ్యి టిప్పర్లో చెలరేగిన మంటలు ను ఆర్పివేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది.

# గంగవరం ఆడపడుచులు మరోసారి మానవత్వం ఉందని నిరూపించారు నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ

ఎడిద గోవిందు కుటుంబానికి అండగా గంగవరం మహిళలు



**రౌతులపూడి సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** రౌతులపూడి మండలం గంగవరం గ్రామంలో ఒక నిరుపేద కుటుంబాన్ని గుర్తించి మేమున్నాం అంటూ గంగవరం గ్రామ ఆడపడుచులు. ఇంకా మానవత్వం బతికే ఉన్నాది అనేదానికి ఈ మహిళలు ఒక ఆదర్శం ఏడిద గోవిందు గత కొన్ని నెలల నుంచి తీవ్ర అనారోగ్యానికి గురై ఎన్నో ఇబ్బందులు పడుతూ ఉన్న కుటుంబాన్ని చూసి ఆ కుటుంబాన్ని ఏవిధంగా మన వంతు సహాయం చేసి వారిని ఆదుకోవాలని ఒక నిర్ణయం తీసుకున్నారు తీసుకున్న మరుక్షణమే ఏడద గోవిందు కుటుంబానికి రెండు నెలకు సరిపడ 50 కేజీల బియ్యం నిత్యవసర సరుకులతో పాటు అనారోగ్యానికి ఏ విధమైన ఆహారం తీసుకోవాలో అన్ని వైద్యులు తెలిపారో వాటిని కూడా ఏర్పాటు చేయడం జరిగింది రాగులు జొన్నలు మరియు ఇంటికి రెండు నెలలకు సరిపడా సరుకులు ఇవ్వడం జరిగింది ఇవి మా ఇంటికి తెచ్చి ఇచ్చినందుకు నాకు చాలా సంతోషమని ఏడద గోవిందు ఎంతో సంతోషం వ్యక్తం తెలిపారు.. అదేవిధంగా మీ గ్రూప్ సభ్యులు ఇలాంటి ఎన్నో మాలాంటి కుటుంబాలకి సహాయ సహకారాలు అందించాలని ఇలాంటి కార్యక్రమాలు మరి ఎన్నో చేయాలని గోవింద మనసు పూర్తిగా కోరుకుంటున్నాను తెలిపారు .. ఇలాంటి మరిన్ని ఎన్నో చేయడానికి మేము మా బృందంతో సిద్ధం కాబోతున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వాడపల్లి బృందం పాల్గొన్నారు

# రౌతులపూడి మండల కేంద్రంలో చిరుధాన్యాలపై అవగాహన సదస్సు కార్యక్రమం



**రౌతులపూడి సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** చిరుధాన్యాలపై అవగాహన సదస్సు షెడ్యూల్డ్ కులాల ఉపప్రణాళిక లో భాగంగా ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏరువాక కేంద్రం పెద్దాపురం వారు రౌతులపూడి మండల కేంద్రంలో చిరుధాన్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో చిరుధాన్యాల ఆవశ్యకత, విలువ జోడింపు మరియు ప్రయోజనాల గురించి ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ ఎ. సీతారామ శర్మ వివరించారు. వ్యవసాయ పరిశోధన స్థానం పెద్దాపురం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఐ.సుధీర్ కుమార్ చిరుధాన్యాల (రాగి, జొన్న, సజ్జ, అరికలు, సామలు ) పంటలలో వివిధ రకాలు, సాగులో మెలకువలను, యాజమాన్య పద్ధతులను వివరించారు ఈ కార్యక్రమంలో రౌతులపూడి మండల వ్యవసాయ అధికారి రెడ్డి ఈశ్వరరావు పాల్గొని వ్యవసాయ శాఖలోని పథకాల గురించి వివరిస్తూ మరియు ఇతర సబ్సిడీలు, డ్రోన్ వాడకం గురించి రైతులకు వివిధ పంటలలో ఉన్న సందేహాలను నివృత్తి చేశారు ఈ కార్యక్రమంలో ఏపీఎం త్రినాథమ్మ జెడ్ బి ఎన్ ఎఫ్ వరలక్ష్మి గ్రామ వ్యవసాయ సహాయకులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు

# పోలవరం ప్యాకేజీ దందా దేవీపట్నం మండలంలో నాన్ ట్రైబల్స్, అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి" ఆదివాసి సంక్షేమ పరిషత్ డిమాండ్





**రంపచోడవరం నియోజకవర్గం, సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** దేవి పట్నం మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా పోలవరం ప్రాజెక్టు పరిహారం విషయంలో కోట్ల రూపాయలు అక్రమంగా దండుకున్న నాన్ ట్రైబల్స్, అవినీతి అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి %జదీజ×ణ% విచారణ జరపాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ డిమాండ్ చేసింది. శుక్రవారం నాడు ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను ఆధ్వర్యంలో బృందం దేవీపట్నం మండలంలోని ఇందుకూరు గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో పలువురు ఆదివాసి నిర్వాసితులు తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా కుంజ శ్రీను మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు ఆదివాసుల జీవితాల్లో శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన అన్నారు. "ప్రభుత్వ, గయ్యాలు, బంజర, ఇంకా కొంతమంది ఆదివాసుల భూములను కబ్జా చేసిన నాన్ ట్రైబల్స్ కోట్ల రూపాయల పరిహారం ప్యాకేజీని వసూలు చేసుకున్నారు. కానీ అసలు హక్కుదారులు అయిన స్థానిక ఆదివాసులు దశాబ్దకాలంగా కార్యాలయాల చుట్టూ తిరుగుతూ అలసిపోయారు. ప్రభుత్వ ధనాన్ని దోచుకోవడంలో కొంతమంది రెవెన్యూ, ఫారెస్ట్, ఉన్నతాధికారులు కూడా భాగస్వాములయ్యారు" అని ఆయన మండిపడ్డారు. అధికారుల నిర్లక్ష్యం, అవినీతి కారణంగా ఆదివాసులు నేటికీ న్యాయం పొందలేకపోతున్నారని ఆయన వివరించారు. 2013లో జరిగిన భూ సేకరణ అవార్డు సమయంలో టేకు, ఇతర చెట్ల పరిహారం కూడా ఆదివాసులకు అందలేదని, కానీ నాన్ ట్రైబల్స్ మాత్రం ఫారెస్ట్ అధికారుల సహకారంతో సులభంగా %చీజ%లు పొందారని ప్రశ్నించారు. కేసులు ఇంకా కొనసాగుతూనే ఉన్నా, నాన్ ట్రైబల్స్ కు కోట్ల రూపాయల ప్యాకేజీలు ఎలా జారీ అయ్యాయని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ అక్రమాలకు సంబంధించిన పూర్తి ఆధారాలు తమ వద్ద ఉన్నాయని, వెంటనే %జదీజ×ణ% దర్యాప్తు జరపాలని, సంబంధిత నాన్ ట్రైబల్స్ మరియు అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. సమస్యల పరిష్కారం కోసం ఆదివాసుల నిరసన పోరాటం దశలవారీగా కొనసాగుతుందని, రానున్న రోజుల్లో రంపచోడవరం ఎస్‌డీసీ ఎల్‌టిఆర్ కార్యాలయాన్ని ముట్టడించనున్నట్లు ఆయన హెచ్చరించారు. అదేవిధంగా, స్థానిక రెవెన్యూ అధికారులు నిర్వాసితులను ఎగతాళి చేసిన ఘటనలను ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. "మీకు ఎమ్మెల్యే న్యాయం చేస్తుందా?" అంటూ అధికారుల తీరును ఆయన ఖండించారు. ఈ వ్యవహారంపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి ఆదివాసుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేసి, ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఇప్పటివరకు అక్రమంగా దండుకున్న ప్రభుత్వ ధనాన్ని రికవరీ చేయాలని, ఇకముందు నాన్ ట్రైబల్స్ కు ప్యాకేజీలు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తీగల బాబురావు, డివిజన్ కోఆర్డినేటర్ పితా ప్రసాద్, నాయకులు యాలగడ్డ నాగేశ్వరరావు, నిర్వాసితులు ముర్ల నాగమణి, పెద్దిరెడ్డి, జీడి పోచివేని, కోసు సోమన్న ధర, తాటి రామన్న దొర, సూరన్న దొర, వీరభద్ర రెడ్డి, కొమరం లచ్చన్న దొర తదితరులు పాల్గొన్నారు.

# పాడేరులో ఇష్ట రాజ్యాంగా నల్లరాయి క్వారీ!!

పూర్తిగా నిలుపుదల చేయాలని

గిరిజనులు ఆవేదన,

పనులను అడ్డుకుంటున్న గిరిజనులకు

పోలీసులతో బెదిరింపులు,

కలెక్టర్ ఫిర్యాదు చేసిన ఫలితం శున్యం.










**పాడేరు, సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** మండలంలో గబ్బంగి పంచాయితీ దేవరపల్లి గ్రామ సమీపంలో నిర్వహిస్తున్న నల్లరాయి క్వారీ నిలుపుదల చేయాలని గత ఏడాది నుండి స్థానిక గిరిజనులు అడ్డుకుంటుండడంతో కొంతమంది క్వారీ నిర్వాహకులు పోలీసుల చేత రాత్రి వేళల్లో పిలిపించి బెదిరింపులకు పాల్పడుతున్నట్లు స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఈ నల్ల క్వారీ నిర్వహణతో సమీప గ్రామాల గిరిజనులతో పాటు రైతులు చేపడుతున్న వ్యవసాయ పంటలను పూర్తిగా నిర్వీర్యం అవుతున్నాయని ఆయా గ్రామాల గిరిజనుల నివాస గృహాలు బీటలూరి నేలమటమవుతుందని స్థానికులు ఆవేదన చెందుతున్నారు, గతంలో బోరింగ్ రిగ్గులతో నల్లరాయి క్వారీ బ్లాస్టింగులు చేస్తుండడంతో ఆ తాకిడికి సమీప గ్రామాల గిరిజనులతో పాటు నెలల వయసున్న శిశువులు,(చిన్నపిల్లలు) మృత్యువాత పడిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని స్థానికులు అంటున్నారు, క్వారీ నిర్వహణతో ఎంతోమందికి ఇబ్బందులు కలుగుతుందని చెప్పినందుకు రాత్రి వేళల్లో పోలీస్ స్టేషన్లకు పిలిపించుకుని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని సమీప గ్రామాల గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఈ క్వారీ నిర్వహణపై గతంలో జిల్లా ఎస్పీ,ఐటీడీఏ పీవో,జిల్లా కలెక్టర్లకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోలేదని గిరిజనులు అంటున్నారు, రోజురోజుకి క్వారీ నిర్వాహకులతో పాటు,వారి బినామీ వ్యక్తుల ఆగడాలు మరింత పెరుగుతుందని స్థానికులు అంటున్నారు, క్వారీ పనులు నిలుపుదల చేయాలని చెప్పినందుకు పోలీసులతో బెదిరింపులకు పాల్పడుతున్నారని వారు అంటున్నారు, ప్రభుత్వం ఇచ్చిన అనుమతులకు భిన్నంగా క్వారీ నిర్వహణతో సమీప ప్రాంతాల పంటలను పూర్తిగా దెబ్బతింటుం దన్నారు, క్వారీ బ్లాస్టింగ్లతో స్థానిక ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని సమీప గ్రామాల గిరిజనులు మండిపడుతున్నారు, ప్రతి శుక్రవారం పాడేరు ఐటీడీఏలో నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో వినతులు ఇచ్చిన సంబంధిత అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు, ఇప్పటికైనా సంబంధిత అధికారులు క్వారీ నిర్వహణ పూర్తిస్థాయి నిలుపుదల చేయకపోతే ఐటీడీఏ జిల్లా కలెక్టర్ కార్యాలయల ముందు ఆందోళన చేపడతామని ప్రభావిత గ్రామాల గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# 15న హుకుంపేటలో మహా ధర్నా



పోలీస్ నోటీసు( u/s 168 BNSS)

దిగువ పేర్కొనబడిన విషయాన్ని మీకు తెలియజేయునది ఏమనగా, హుకుంపేట మండలం, బూర్జ పంచాయితీ, మజ్జివలస గ్రామ పరిధిలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం చేయుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నవయుగ ఇంజనీరింగ్ కంపెనీకు అనుమతి ఇచ్చి యున్నది.

ఈ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ర్యాలీలు, ధర్నాలు, సభలు నిర్వహించదలచిన యెడల తప్పనిసరిగా పోలీసు శాఖ అనుమతిని కనీసం మూడు (03) రోజుల ముందుగానే పొందవలెను.

అదేవిధంగా, ఈ సభలు, ర్యాలీలు, ధర్నాలలో ఇతర మండలాల నాయకులను గాని ప్రజలను గాని అనుమతించరాదు. మీరు చేపట్టే కార్యక్రమాల వలన భవిష్యత్తులో సంభవించగల Law & Order సమస్యలకు మీరే పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుంది.

ఇట్లు,

స్టేషన్ హౌస్ ఆఫీసర్

హుకుంపేట పోలీస్ స్టేషన్

అల్లూరి సీతారామరాజు జిల్లా

విజయవంతం చేయండంటూ పోస్టర్లు విడుదల!

గిరిజనులు చేపట్టే శాంతియుత నిరసనపై

పోలీసు ఆంక్షలు సరికాదు

హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణ వ్యతిరేక

పోరాట కమిటీ



**హుకుంపేట, సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి వ్యతిరేకిస్తూ ఈనెల 15న హుకుంపేట మండల కేంద్రంలో హైడ్రో పవర్ ప్రాజెక్టు వ్యతిరేక పోరాట కమిటీ, మరియు ఆదివాసీ గిరిజన సంఘం అధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా ధర్నాను విజయవంతం చేయాలని ముద్రించిన, గోడపత్రికలను పోరాట కమిటీ నాయకులూ విడుదల చేశారు. ఈ సందర్భంగా పోరాట కమిటీ కో-కన్వీనర్,ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి టి క్రిష్ణరావు,కన్వీనర్ ఎం.సురేష్ కుమార్ మాట్లాడుతూ మండలానికి చెందిన బుర్జ,మజ్జివలసా పంచాయితీ పరిధిలోని చిట్టంవలస,కుసుమ వలస గ్రామాల్లో, ప్రభుత్వం ఏకపక్షంగా హైడ్రో పవర్ పంపుడు ప్రాజెక్టు నిర్మాణానికి పునుకొంటున్నారాన్నరు. తక్షణమే ప్రోజెక్ట్ నిర్మాణ ఒప్పందాలను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఆదివాసీల హక్కులు,చట్టాలను తుంగలోతొక్కి ఆదివాసుల అభిష్టానాన్ని పట్టించుకోకుండా కార్పొరేట్ కంపెనీలకు ప్రభుత్వం ఆదివాసుల భూములను అప్పజెప్పడం దుర్మార్గమైన చర్య అన్నారు అనుమతులను వెనక్కి తీసుకోకపోతే మరో బాక్సైట్ తరహా ఉద్యమం తప్పదని వారు హెచ్చరించారు. రాజ్యాంగం ద్వారా ఆదివాసులకు సంక్రమించిన ప్రత్యేక హక్కులు చట్టాలను దిక్కరించి ప్రభుత్వాలు చేపడుతున్న ఏకపక్ష నిర్ణయాల కారణంగానే ఆదివాసులు రోడ్లపై కొచ్చి ఆందోళనలు చేపడుతున్నారాన్నురు. బాదితులకు అండగా నిలుస్తూ వివిధ ప్రజా సంఘాలు, నాయకులు శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని అనుమతి కోరితే బాధితులకు పోలీసులు సాకరించాల్సిందిపోయి సవాలక్ష ఆంక్షలు విధిస్తూ నోటీసులు జారీచేసి కార్పొరేట్ సంస్థలకు మద్దతు ఇవ్వడం సరి కాదన్నారు. బాధితులు శాంతియుతంగా చేపడుతున్న అందోలనాలపైన,నిరసన కార్యక్రమాలపైన పోలీసు ఆంక్షలు ఎత్తివేయాలన్నారు. ఈ కార్యక్రమనికి ఎంపీటీసీ మజ్జి హరిబాబు,పోరాట కమిటీ నాయకులు మజ్జి క్రిష్ణ కుమార్,సాలేపి కామరాజు,సిరగం లవకుశ,చొంపి బట్టన్న, పోజారి బుద్ధు,సాలెపి చొందోర్ పాల్గొన్నారు.

# వేళంగి, పెద్దమల్లాపురం, గిరిజన గ్రామాల ఆర్టీసీ బస్సు ని ప్రారంభించిన ఎమ్మెల్యే వరపులు సత్య ప్రభ రాజా





**శంఖవరం సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని వేలంగి పెద్ద మల్లాపురం గిరిజన గ్రామాలకు నూతనంగా మంజూరు చేసిన రాష్ట్ర రవాణా రోడ్డు బస్సు సర్వీసును శుక్రవారం ప్రతిపాడు శాసన సభ్యురాలు వరపుల సత్య ప్రభ రాజా చేతుల మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా మాట్లాడుతూ గత దశాబ్ద కాలం పైబడి గిరిజన గ్రామాలైన వేలంగి పెదమల్లాపురం గ్రామాలకు రోడ్డు మరియు బస్సు సౌకర్యం లేక గిరిజన ప్రాంత ప్రజలు విద్యకు, వ్యాపారానికి, ఆరోగ్య సమస్యలు సంబంవించినప్పుడు చాలా ఇబ్బందులు గురి అయ్యారని. గత ఎన్నికల సమయంలో గిరిజన ప్రాంతాల్లో నేను పర్యటించినప్పుడు గిరిజన సోదర సోదరీమణులు చెప్పిన సమస్యలను గుర్తించి దివంగత నేత వరుపుల రాజా గిరిజన గ్రామ ప్రాంత ప్రజల సమస్యల కొరకు ఏ విధంగా అయితే కృషి చేసేవారో అదే విధంగా ఆయన ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా ఆశయాలకు అనుగుణంగా శాసనసభ్యులుగా బాధ్యతలు స్వీకరించిన సంవత్సరం కాలం లోపే గిరిజన గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించడం జరిగిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ సహకారంతో గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేయడం జరుగుతుందని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని ఆమె తెలిపారు. సూపర్ సిక్స్ పథకాల్లో మహిళలకు మూడు పథకాలు కేటాయించడం జరిగిందని తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్, రాష్ట్రమంతటా ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని కూటమి ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని దీనిలో భాగంగానే ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించిన వెంటనే గిరిజన గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుని గిరిజన ప్రాంత అభివృద్ధికి సహకరించాలని కోరారు. కూటమి ప్రభుత్వంలో అందరూ కలిసికట్టుగా ముందుకు వెళ్లడం జరుగుతుందని అందరి సహకారంతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని సూచించారు. నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు పర్వత సురేష్ మాట్లాడుతూ గిరిజన గ్రామ ప్రాంత ప్రజల బస్సు సౌకర్యం కోసం కృషి చేసిన వంటి కాకినాడ ఎంపీ ఉదయ శ్రీనివాస్ కు ప్రత్తిపాడు శాసన సభ్యురాలు సత్యప్రభ రాజా కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ గిరిజన గ్రామాలు తెలుగుదేశం పార్టీకి పట్టుకొమ్మలు లాంటివని, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు దేవంగత నేత నందమూరి తారక రామారావు గిరిజన గ్రామాల అభివృద్ధికి అనేక రకాలుగా కృషి చేశారని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గిరిజన గ్రామాల అభివృద్ధి కొరకు గతంలో గిరిజన గ్రామ ముఖ ద్వారమైన పెద్ద హల్లాపురం వచ్చారని తెలిపారు. తెలుగుదేశం పార్టీకి గిరిజన గ్రామాలపై మొక్కువ ఎక్కువ అని, గతంలో దివంగత నేత పరుపుల రాజు గిరిజన గ్రామాల్లో పర్యటించి వారి సమస్యలపై పోరాడుతూ గిరిజన పుత్రుడిగా పేరు సంపాదించాలని ఆయన ఆశీస్సులతో ప్రస్తుత శాసన సభ్యురాలు సత్య రాజా చేతుల మీదుగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ బద్ది మనణి రామారావు, సొసైటీ డైరెక్టర్ గాబు కృష్ణ, దాసం శేషారావు, పెంటకోట మోహన్, మాజీ జెడ్పిటిసి బచ్చల గంగ, కూటమి నాయకులు కీర్తి సుభాష్, ఈగల దేవుళ్ళు,పాకల ప్రసాద్, గాబు సుభాష్, తలపంటి బుజ్జి, ఓలేటి లక్ష్మీనారాయణ, ప్రగడ మహేష్, తోట అప్పారావు, బుద్రా వాసు, రౌతు శ్రీనివాస్, ఈగల త్రిమూర్తులు, రాజాల చిట్టిబాబు, బొమ్మిడి సత్తిబాబు, పలివెల సతీష్, సర్నం గోవిందు తదితరులు పాల్గొన్నారు.


# సీతారాం ఏచూరి గారికి నివాళి



**సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** సిపిఎం పూర్వ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా త్రిపురాంతకం మండలంలోని సిఐటియు కార్యాలయం నందు నివాళి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ వై లాభాన్ మాట్లాడుతూ సీతారాం ఏచూరి గారి స్ఫూర్తితో భవిష్యత్తు కర్తవ్యాలను నిర్వర్తించడం కోసం ప్రతి ఒక్కరం పాటుపడాలని ప్రస్తుత సమయంలో లౌకిక ప్రజాస్వామ్య వాదులను కలుపుకొని బిజెపి ఆర్ఎస్ఎస్ ప్రమాదాన్ని ప్రజలకు వివరించడం కోసం అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని వారు తెలియజేశారు. సామాజిక న్యాయం కోసం నికరంగా నిలబడి పోరాడినపుడు మాత్రమే ఏచూరి గారికి మనం ఘనమైన నివాళి ఇచ్చినట్టు అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ బాల త్రిపుర సుందరి దేవి లారీ ట్రాన్స్పోర్ట్ యూనియన్ అధ్యక్షులు దమ్ము చెన్నకేశవులు సభ్యులు మహంకాళి మోహన్ రావు గుంజా ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.వై లాభాన్ సిఐటియు మండల కన్వీనర్

# వైద్య సేవలను పరిశీలించిన తాసిల్దార్ కే వెంకటేశ్వరరావు

పుల్లలచెరువు వైద్య సేవలు విస్తృతం చేయాలి'



**పుల్లలచెరువు సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు వైద్య సేవలను గ్రామాల్లో విస్తృతంగా అందించాలని పుల్లలచెరువు తహశీల్దార్ కే.వెంకటేశ్వరరావు వైద్య సిబ్బందికి సూచించారు. శుక్రవారం అసుపత్రిని విజిట్ చేసిన ఆయన ఓపీ రిజిస్టర్లను, అందుతున్న సేవలను, సౌకర్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పారిశుద్ధ్య లోపాలతో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే సీజనల్ జ్వరాల వ్యాధులలో ముఖ్యంగా జలుబు, ఫ్లూ, డెంగ్యూ, మలేరియా, ర్ ఎస్ వి వంటివి ఉంటాయి, ఇవి వాతావరణ మార్పులు, పెరిగిన తేమ, వైరస్‌లు, దోమల వ్యాప్తి వంటి కారకాల వల్ల వస్తాయి. ఈ జ్వరాలతో పాటు దగ్గు, జ్వరం, శరీర నొప్పులు, విరేచనాలు, అలసట వంటి లక్షణాలు కనిపిస్తాయి. అని ఆయన అన్నారు. అనంతరం డాక్టర్ శ్రీనాథ్ మాట్లాడుతూ శీతాకాలం వెచ్చని, సౌకర్యవంతమైన వాతావరణంలో ఇంట్లో ఉండటానికి ఉత్తమ సమయం, అదే సమయంలో వేడి పానీయాలు కుటుంబ సభ్యులు మరియు స్నేహితులతో కలిసి ఆనందిస్తారు. అయితే, ఈ సీజన్ అనిశ్చితులతో నిండి ఉంటుంది ఎందుకంటే వైరల్ ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. శీతాకాలాలు ప్రతి ఒక్కరినీ ప్రభావితం చేసే వ్యాధుల జాబితాకు ప్రసిద్ధి చెందాయి. శీతాకాలపు కాలానుగుణ అనారోగ్యాలలో సాధారణ జలుబు మరియు తీవ్రమైన న్యూమోనియా ఉన్నాయి, ఇవి చాలా సాధారణ వ్యాధులలో ఒకటిగా మారతాయి. ఇది మన దైనందిన జీవితాన్ని ప్రభావితం చేస్తుంది. అందువల్ల, ప్రతిరోజూ మనల్ని మనం జాగ్రత్తగా చూసుకోవడం విలువైనది. అని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీనాథ్, సిబ్బంది . తాసిల్దార్ కే వెంకటేశ్వరరావు సిబ్బంది ఉన్నారు.

# రీజనల్ కోఆర్డినేటర్ బొత్సను కలిసిన ముద్రగడ గిరిబాబు



**శంఖవరం సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** ఉభయగోదావరి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ శాసనమండలి ప్రతిపక్ష నేతను శుక్రవారం విజయవాడలో నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడగిరి బాబు కలిశారు. బొత్స సత్యనారాయణ నియోజకవర్గంలో పార్టీ స్థితిగతులపై చర్చించి నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసేలా కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. త్వరలోనే బూత్ కమిటీలను, గ్రామ కమిటీలును పూర్తిచేసి పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. గిరిబాబు మాట్లాడుతూ గ్రామాల్లో గ్రామ కమిటీలు, బూత్ కమిటీలు, అనుబంధ విభాగాల కమిటీ లు త్వరగా పూర్తి చేసి స్థానిక ఎన్నికలు కు సిద్దంగా ఉండాలన్నారు.

# నాటుసారా స్థావరాలపై దాడి 10లీటర్లతో ఇద్దరు అరెస్టు



**కొయ్యూరు, అల్లూరి జిల్లా సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని మంప శివారు రహస్య ప్రదేశంలో సారా తయారు చేసి విక్రయాలు జరుపుతున్నట్టు అందిన సమాచారం పై సారా స్థావరాలపై దాడి చేసి 10లీటర్ల నాటు సారా ను పట్టుకున్నట్టు మంప ఎస్ ఐ శంకరరావు తెలిపారు. సారా అక్రమంగా తాయారు చేసే అప్పారావు , సత్తిబాబు లను అరెస్టు చేసి సారా నీ స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ముద్దాయిలను రిమాండ్ కు తరలించి కోర్టు కు హాజరు పర్చుతున్నట్టు ఎస్ ఐ తెలిపారు. మంప పోలీస్ స్టేషన్ పరిధిలో ఏ గ్రామంలోనైన సారా తయారికి పాల్పడినా, విక్రయాలు సాగించినా అలాంటి వాటిపై చట్ట పరమైన చర్యలు తప్పవని ఎస్ ఐ శంకరరావు హెచ్చరించారు. అలాగే ఏ ప్రాంతంలోనైన సారా తయారు చేసిను, అమ్మకాలు సాగించిన పోలీసులకు సమాచారం అందించాలని మంప, కొయ్యూరు ఎస్ ఐ లు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# రాజేంద్రపాలెం పి హెచ్ సి వైద్యాధికారిగా జగదీష్ నాయక్ నియామకం.



**కొయ్యూరు, అల్లూరి జిల్లా సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** కొయ్యూరు మండలం రాజేంద్రపాలేం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన (రెండవ ) వైద్యాధికారిగా జగదీష్ నాయక్ నియమిస్తూ జిల్లా వైద్యాధికారి అదేశాలు జారీ చేశారు.ఈ మేరకు నూతన వైద్యాధికారి శుక్రవారం ఇక్కడ వైద్యాధికారిగా భాద్యతలు స్వీకరించారు. గత ఆరు నెలలుగా ఈ పి హెచ్ సి లో వైద్యుల కొరత ఉండగా యూ. చిడిపాలెం పి హెచ్ సి నుంచి డిప్టేషన్ పై ఒక వైద్యాధికారిని నియమించగా కొంత మేరకు ఇబ్బంది తొలగింది. రాష్ట్ర వ్యాప్తంగా నూతన వైద్యాధికారుల నియామకంలో భాగంగా ఈ పి హెచ్ సి కి ఇద్దరు వైద్యాధికార్లను వారం వ్యవధిలో నియమించటం పట్ల స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, పి హెచ్ సి వైద్య సిబ్బంది హర్షం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ మరియు డిఎంఅండ్ హెచ్ కు విరాంత కృతజ్ఞతలు తెలియజేసారు.

# బచ్చు రాంబాబు భార్య పలకరించిన మురళిరాజు



**ప్రత్తిపాడు సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** ప్రతిపాడు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన బచ్చు రాంబాబు భార్య మోకాలు ఆపరేషన్ చేయించుకున్నారని వారి పలకరించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్న ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు నరసాపురం పార్లమెంటు పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జువ్వల సుజాత,బాబులు కోలా తాతబాబు ముచ్చర్ల దాసు జువ్వల దొరబాబు ముచ్చర్ల రాజు ,బావిశెట్టి రాఘవ కడారి వీరన్న ,కడారి తాసు చల్లాది రమణ కడారి ఆదినారాయణ(నాని) ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రీజనల్ కోఆర్డినేటర్ బొత్సను కలిసిన ముద్రగడగిరి బాబు



**ప్రత్తి పాడు సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** ఉభయగోదావరి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ శాసనమండలి ప్రతిపక్ష నేతను శుక్రవారం విజయవాడలో నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడగిరి బాబు కలిశారు. బొత్స సత్యనారాయణ నియోజకవర్గంలో పార్టీ స్థితిగతులపై చర్చించి నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసేలా కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. త్వరలోనే బూత్ కమిటీలను, గ్రామ కమిటీలును పూర్తిచేసి పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. గిరిబాబు మాట్లాడుతూ గ్రామాల్లో గ్రామ కమిటీలు, బూత్ కమిటీలు, అనుబంధ విభాగాల కమిటీ లు త్వరగా పూర్తి చేసి స్థానిక ఎన్నికలు కు సిద్దంగా ఉండాలన్నారు

## శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ, జిల్లా కలెక్టర్ సగిలి షాన్ మోహన్ మరియు మత్స్యశాఖ అధికారులతో కలిసి ఏలేరు జలాశయంలో పది లక్షల చేప పిల్లలను విడుదల చేశారు





**ప్రత్తిపాడు సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభ మాట్లాడుతూ చేప పిల్లల విడుదల ద్వారా స్థానిక మత్స్యకారుల జీవనోపాధిని బలోపేతం చేయడం, వారికి స్థిరమైన ఆదాయ మార్గాలను అందించడం, వారి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు... జలాశయంలో చేపల పెంపకం ద్వారా ఏలేరు పరిసర గ్రామాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయి, కుటుంబాల ఆర్థిక స్వావలంబనకు దోహదపడతాయి అన్నారు.."ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి, వారి సామాజిక మరియు ఆర్థిక అభివృద్ధికి పూర్తిగా కట్టుబడి ఉంది. ఆధునిక పథకాలు, శిక్షణ కార్యక్రమాలు, సబ్సిడీ నిధులు అందించి వారి జీవితం మరింత సుస్థిరంగా మారేలా కృషి చేస్తుందన్నారు.. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలను మత్స్యకారులు సక్రమంగా వినియోగించుకుని లబ్ధి పొందాలని . ప్రతి మత్స్యకారుడు, ప్రతి మత్స్యకార కుటుంబం ప్రగతి పథంలో నడవాలని, వారి జీవితం సంతోషంగా, సమృద్ధిగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాను" అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమానికి అధికారులు, స్థానిక ప్రజలు, మత్స్యకారులు మరియు ఎన్డీఏ కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు..

## మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డిని కలిసిన మంత్రి వాసంశెట్టి



**రాజమహేంద్రవరం సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తిలక్ రోడ్డులోని రాజమహేంద్రవరం సిటీ కార్యాలయానికి వచ్చారు. రాజమండ్రి ప్రెస్ క్లబ్‌లో ప్రెస్ మీట్ అనంతరం ఆయన నేరుగా తిలక్ రోడ్డు చేరుకుని నగర టీడీపీ కార్యాలయంలో రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబుతో పాటు మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావును మర్యాదపూర్వకంగా కలిశారు. నగర టీడీపీ క్లస్టర్లు, ఇన్‌ఛార్జ్‌లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల్లో తప్పుల సవరణకు మరో అవకాశం కల్పించిన ప్రభుత్వం



**పుల్లల చెరువు సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** ప్రకాశం జిల్లా పుల్లలచెరువు మండలం లో రేషన్ కార్డుల్లో పేర్ల తప్పులు, చిరునామా మార్పులు, కొత్తగా సభ్యుల చేర్పులకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని పుల్లల చెరువు తహశీల్దార్ వెంకటేశ్వర్లు తెలిపారు. సవరణల కోసం సచివాలయాల్లో లేదా మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. కెవైసి ప్రక్రియ పూర్తి రేషన్ కార్డుదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. కార్డుదారులు ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.

## నిందితున్ని కఠినంగా శిక్షించాలి



**దేవనకొండ సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన దేవుని కొండలు 8 నెలల కుమారున్నిడ్రమ్ములో వేసి చంపి, తన భార్యపై హత్యాయత్నం కు పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని మహిళ సంఘం నాయకురాలు జ్యోతి ఎర్రమ్మ, సిఐటియు నాయకులుబలరాముడు, రామాంజనేయులుపార్టీ నాయకులు వీర అశోక్,పేర్కొన్నారు,శుక్రవారం పోలీస్‌స్టేషన్ వద్దనిందితున్ని కఠినంగా శిక్షించాలని ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గతంలో కూడా మొదటి భార్యను కిరాతకంగా చంపిన అతనిని ఉరితీయాలని డిమాండ్ చేస్తూ బాధ్యత మహిళ తరపున గ్రామస్తులుబాధ్యత మహిళ బంధువులతో రాష్ట్రరోక ఐదు గంటల పాటు జరిగింది.కార్యక్రమంలో పాల్గొన్న మన పార్టీ నాయకులు వీరశేఖర్,అశోక్,యూసఫ్ భాష,సూరి,మహిళా సంఘం నాయకురాలు జ్యోతి, ఎర్రమ్మ డివైఎఫ్ఐ నాయకులు రాముడు మహేంద్ర నాగేంద్ర సిఐటియు నాయకుడు బలరాముడు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పుల్లలచెరువు మండలంలో విద్యుత్ సరఫరా నిలిపివేత



**పుల్లల చెరువు సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** మండలంలో ఈ నెల 13వ తేదీన విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏ.ఇ తెలిపారు. మండలంలోని అన్ని 33 /11 కే.వి. విద్యుత్ సబ్ స్టేషన్ల మెయింటెనెన్స్ ఉన్న కారణంగా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు వినియోగదారులకు తెలిపారు. ఈ అసౌకర్యాన్ని గమనించి విద్యుత్ వినియోగదారులు సహకరించ వలసినదిగా ఆయన కోరారు.

## మహిళలకు స్మార్ట్ కార్డులు పంపిణీ చేసిన

### శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు



**అనకాపల్లి జిల్లా నర్సీపట్నం సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు చేతుల మీదుగా శుక్రవారం నర్సీపట్నం లో ఏర్పాటు చేసిన సభలో ఆయన మహిళలకు స్మార్ట్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ నుండి మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తూ వచ్చారని అందులో భాగంగా ఈరోజు మహిళల పేరట తెలుపు రేషన్ కార్డు కి బదులుగా స్మార్ట్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందని దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నర్సీపట్నం ఇంచార్జ్ సూర్యచంద్ర తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ నాథవరం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

## నిర్వాహసితులను పరామర్శించిన ఊట్కూరి...



**ఆలేరు సెప్టెంబర్ 12. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో గురువారం కురిసిన భారీ వర్షంతో మున్సిపాలిటీ పరిధిలోని రంగనాయక స్వామి ఆలయం, కుమ్మరి వాడ, 11, 12 వార్డులకు చెందిన పలువురి నివాసాలు నీటిలో మునిగిపోయిన విషయం తెలుసుకున్న బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరి సురేష్ గౌడ్ శుక్రవారం నాడు నిర్వాసితులను వారికి నివాసాలకు వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కూడా ఈ ప్రాంతం ముంపుకు గురైనప్పటికీ ప్రజా ప్రతినిధులు, అధికారులు నిర్లక్ష్యం చేయడంతో మరోసారి ఈ ప్రాంతం నీటిమనగాల్సిన పరిస్థితి నెలకొన్నదని ఆరోపించారు. వెంటనే ముంపు ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం కనుక్కొని, వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు తునికి దశరథ, పట్టణ నాయకులు కళ్లెం రాజు, ఏలుగల వెంకటేష్, బందెల సుభాష్, తదితరులు పాల్గొన్నారు....

# కూటమి ప్రభుత్వం పై వైసీపీ ది విషపు ప్రచారం



ఆర్థిక సంక్షోభం ఉన్న సూపర్ సిక్స్ పథకాలు కొనసాగింపు

కులాలు మధ్య చిచ్చు పెట్టేందుకు వైసీపీ యత్నం

యూరియా అధిక వాడకం వల్ల భూ సారం తగ్గుతుంది

కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

**రాజమహేంద్రవరం సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తున్న మంచి ప్రభుత్వం పై వైఎస్ఆర్సీపీ నాయకులు విష ప్రచారం చేస్తున్నారని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయలేరని గతంలో వైసిపి ప్రచారం చేసిందని కానీ రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఉన్నా వాటిని అధిగమించి కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అద్భుతంగా అమలు చేస్తుందన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని కానీ ఒక్కటి రెండు సంఘటనలను భూతద్దంలో చూపిస్తూ వైసీపీ నాయకులు విష ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. గతంలో వైసిపి రైతులకు సగటున 5 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా సరఫరా చేసే ఎన్డీఏ కూటమి సగటున 7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేస్తుందన్నారు. కానీ వైసీపీ దుష్ ప్రచారం చేయడం తగదన్నారు. అలాగే గీత కార్మికుల కులాలను విడదీయడానికి 2023లో బీసీ మంత్రి చెల్లుబోయిన వేణు గోపాల్ చీకటి జీవో తెచ్చారని ఆరోపించారు. అయితే నేడు అదే పార్టీ నాయకులు కులాలు వీడదీశారంటూ గగ్గోలు పెట్టడం దారుణమన్నారు. వైసీపీ ఒక ఫేక్ పార్టీ అని ఈ విషయాన్ని ఆ పార్టీ నాయకులు గ్రహించి పార్టీ నుంచి బయటకు రావాలని హితవు పలికారు. గీత కార్మికుల కులాలను ఒకే తాటిపైకి కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. కానీ గీత కార్మిక కులాలను ఓసీలుగా మారుస్తున్నారని అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసీపీ అధ్యక్షుడు జగ్గిరెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. కులాల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నించిన వైసీపీ నాయకులు గీత కార్మికుల కులాలపై మాట్లాడే హక్కు లేదన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా గీత కార్మికులకు బార్ల కేటాయింపులో 10 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గతంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ కులాలకు 34 శాతం ఉంటే దానిని 24 శాతానికి వైసీపీ తగ్గించిందన్నారు. అటువంటి పార్టీ బీసీ లో గూర్చి మాట్లాడటం తగదన్నారు. అలాగే ఆటో కార్మికుల కోసం దసరా నుంచి సంవత్సరానికి రూ. 15 వేలు చొప్పున అందిస్తామన్నారు. సాగునీరు అధికం గా ఉన్నందున రైతులు యూరియా తక్కువగా వినియోగించుకోవాలని, అధిక యూరియా వాడితే భూసారం తగ్గిపోయే అవకాశం ఉందని మంత్రి సూచించారు. ఏపీ శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు మాట్లాడుతూ... గీత కార్మికుల కుటుంబాలను ఒకతాటి పైకి తీసుకువచ్చిన ఘనత కూటమి కే దక్కుతుందన్నారు. త్వరలో ఆదరణ పథకం ద్వారా కులవృత్తులు వారికి పనిముట్లు అందించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం బీసీలకు సంబంధించిన 28 పథకాలను వైసీపీ ప్రభుత్వం తొలగించింద న్నారు. గతంలో గీత కార్మికుల కులాలను 5 తెగలుగా విభజించిందన్నారు. నేడు కూటమి ప్రభుత్వం వాటిని అన్నింటిని కలిపిందని తెలిపారు. గీత కార్మికుల కుటుంబాన్ని ఆర్థిక భరోసా కల్పించిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో శెట్టి బలిజ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ దొంగ శ్రీను, 1వ వార్డు మాజీ కార్పొరేటర్ కడాలి రామకృష్ణ, 50వ వార్డు టీడీపీ ఇన్చార్జి చింతపల్లి నాని, 27వ వార్డు ప్రెసిడెంట్ కొప్పిశెట్టి చిన్నా, 28వ వార్డు ఇన్చార్జి పాలిక సతీష్, 28వ వార్డు ఇన్చార్జి శీలం గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## సెల్ టవర్ ఏర్పాటు చేయాలి!!



అంబులెన్స్ కోసం ఫోన్ చేయాలంటే కొండ ఎక్కల్సిందే.

నెట్వర్క్ సౌకర్యం కల్పించండి.



**అనకాపల్లి జిల్లా, రావికమతం సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా రావికమతం మండలం కొట్నబిల్లి, టి.అజ్జాపురం పంచాయతీ పరిధిలో పి.కోట్నబిల్లి, రామన్న దొరపాలెం. కె.కోట్నిబిల్లి, గదభపాలెం గ్రామాల్లో 260 కుటుంబాలు800 మంది జనాభా జీవనం సాగిస్తూ ఉన్నారు. ఎంపీపీ స్కూల్స్ మూడు గ్రామాలు అంగన్వాడి సెంటర్ లో పెన్షన్ నిమిత్తం వృద్ధులు, ఉపాధి హామీ కార్మికులు, విద్యార్థులు,యువకులు సెల్ సేవలు అందుబాటులో లేకపోవడంతో త్రివేర ఇబ్బందులు గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ ద్వారా సంక్షేమ పథకాలు అందజేస్తున్నారు. నిండి గర్భిణీ హాస్పిటల్ కి తీసుకెళ్లాలంటే సమయానికి అంబులెన్స్ కోసం ఫోన్ కి సిగ్నల్ ఉండవు. సిగ్నల్ కోసం కొండ ఎక్కఎక్కల్సిందే. రేషన్ బియ్యం ఫింగర్ ప్రింట్ ఇయాలంటే సిగ్నల్ దగ్గరికి తీసుకుని ఫింగర్ ప్రింట్ వేస్తున్నారు. అంగన్వాడీ ఫేషియల్ ద్వారా అంగన్వాడి గర్భిణీ స్త్రీలకు సిగ్నల్ కోసం కొండెక్కి ఫేస్ యాప్ తీస్తున్నారు. వృద్ధులకు పెన్షన్ ఇవ్వాలంటే గ్రామానికి సిగ్నల్ లేదు. సిగ్నల్ ద్వారా తీసుకుని వెళ్లి పెన్షన్ ఇస్తున్నారు. ఉపాధి హామీ పథకం పనిచేస్తున్నటువంటి మాకు ఫోటో తీసి అప్లోడ్ చేయాలంటే సెల్ సిగ్నల్ ఉండాలని మా గ్రామానికి సెల్ సిగ్నల్ లేకపోవడంతో ఫోటో తీసి అప్లోడ్ కోసం సిగ్నల్ కు కిలోమీటర్ ద్వారా వెళ్ళవలసి వస్తుంది. కె.కోట్నిబిల్లి పంచాయతీ కేంద్రంలో గ్రామ సచివాలయం ఉంది. సచివాలయం బిల్డింగు నిర్మాణం దశలో ఆగిపోయింది. రేషన్ కార్డు,క్యాస్ట్ సర్టిఫికెట్,సచివాలయం అధికారులు,అధికారులు కలవలన్నా పది కిలోమీటర్ల దూరం టి. అజ్జాపురం రావాల్సిందే. ఈ విధంగా ప్రభుత్వం పెన్షన్ పథకాల అందాలంటే తప్పనిసరిగా సిగ్నల్ ఉండాలని సిగ్నల్ లేకపోవడంతో మా గ్రామాల గిరిజనులు అనేక ఇబ్బందులు గురవుతున్నారు. పి.కోట్నిబిల్లి గ్రామంలో సిగ్నల్ టవర్ ఏర్పాటు చేసి మా స్కూల్ పిల్లలు ఫోటోలు తీసి అప్లోడ్ చేయాలి అన్న కిలోమీటర్ దూరం వస్తుందని ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మేడం మా గ్రామాలకు సెల్ టవర్ సేవలు అందించాలని అనేకసార్లు అధికారులు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు, ఇప్పటికైనా కొండ ఆనుకుని ఉన్న గ్రామాలకు సిగ్నల్ అందించాలనిచేతులు జోడించి జిల్లా కలెక్టర్ ని వేడుకోవడం జరిగింది. ఈ ఆదివాసీ గిరిజన మహిళా సంఘం పెంట్లి గౌరీ, తాడి అచ్చి అమ్మా,గిరిజన సంఘం నాయకులు పాడి బెన్నయ్య,ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు కే.గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నిర్మించాలి

ప్రజలకు వైద్యం సేవలు అందుబాటులో ఉంచాలి



**అనకాపల్లి జిల్లా,దేవరాపల్లి, సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం, మాకవరపాలెం(నర్సీపట్నం) సహా రాష్ట్రంలోని పది కొత్త మెడికల్ కళాశాలలను పబ్లిక్ ప్రైవేట్ పార్ట్ నర్ సిప్పు (పిపిపి) విధానంతో నిర్మించాలని విడుదల చేసిన జీవో నెం.590 ని వెంటనే ఉప సంహరించుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి వెంకన్న డిమాండ్ చేసారు శుక్రవారం అయిన ఓప్రకటన విడుదల చేసారు, ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా,ఆరోగ్య రంగాన్ని లాభాపేక్షం కోసం ప్రైవేట్ సంస్థలకు అప్పగించే నిర్ణయాన్ని వెంటనే విడనాడలని డిమాండ్ చేసారు,అనకాపల్లి జిల్లా మాకవరపాలెంలో మెడికల్ కాలేజీ ఇప్పటికే కోన్ని భవనాలను గత ప్రభుత్వం హయాంలోనే నిర్మాణాలు చివరి దశలోకి వచ్చాయని తెలిపారు.వీటిని పూర్తి చేసి వైద్య సేవలు వెంటనే ప్రారంభించే అవకాశం ఉన్నప్పటికి. అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం 10 మెడికల్ కాలేజీలను పిపిపి పేరుతో ప్రైవేటుపరం చేయాలను కోవడం దారుణమన్నారు ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే వైద్య కళాశాలలు ప్రతిభకు, సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తాయని అన్నారు అదే ప్రైవేట్ యాజమాన్యాలు అయితే సంపన్నులకే సీట్లు ఇస్తారని అందోళన వ్యక్తం చేసారు వ్యాపార దృక్పథం ముందుకు వచ్చి పేద ప్రజలకు వైద్యం అందకుండా పోతుందని తెలిపారు. వైద్యం ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉండట మే సరైనదని అన్నారు ప్రపంచంలో అనేక దేశాల్లో నిరూపించ బడిందన్నారు. ప్రైవేట్ రంగంలో ఆజమాయిషీలో ఫీజులు, అడ్మిషన్లు వాటిలో దొల్లతనం అనేక సందర్భాల్లో బయటపడిందని తెలిపారు. దీనితో పేద, మధ్యతరగతి విద్యార్థులు వైద్య విద్యకు దూరం మౌతారని తెలిపారు వైద్య విద్య, ఆరోగ్యం ప్రజా హక్కులను ప్రైవేటు లాభాల కోసం తాకట్టు పెట్టడం సరైనది కాదన్నారు. ఇప్పటికే ప్రైవేటు మెడికల్ కాలేజీలు ఫీజుల భారం వలన సాధారణ ప్రజలకు విద్య వైద్యం అందని పరిస్థితి తలెత్తిందని తెలిపారు ఈ తరుణంలో ప్రభుత్వమే కొత్త మెడికల్ కాలేజీలను పూర్తిగా ప్రభుత్వ రంగంలోనే నిర్మాణం చేసి ప్రజలకు వైద్యం అందు బాటులోకి తీసుకురావాలని వెంకన్న డిమాండ్ చేసారు,

## లౌకిక విలువలతో కూడిన గొప్ప రాజకీయ నాయకులు ఏచూరి



**బూర్గంపాడు సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** దేశంలో మతోన్మాద రాజకీయాలు హద్దు మీరి, దేశ ప్రజలపై అనేక అంశాలు విధిస్తూ, కట్టు, బొట్టు, తినే తిండిపై సైతం ఆంక్షలు విధిస్తుంటే లేని లోటు స్పష్టంగా కనిపిస్తుందని తెలిపారు. భారత రాజ్యాంగ, మౌలిక విలువైన ప్రజాస్వామ్యం, లౌకికవాదం, ఫెడరలిజం, సామాజిక న్యాయం, సమానత్వం, సోషలిజంపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రమైన దాడి చేస్తున్న తరుణంలో ఆ దాడులను హెచ్చరించి పోరాడే శక్తులను ఐక్యం చేసేందుకు, సీతారాం ఏచూరి చూపిన తరహాలో సమీకరించి, పాలక ప్రభుత్వం ఆరంభిస్తున్న విష సంస్కృతికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆ రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ తన రాజకీయ పబ్బం కడుక్కునేందుకు ఎంతటి దిగజారుడుతనాలకు పాల్పడుతున్నారో ఇటీవల బీహార్ రాష్ట్రంలో వెలుగు చూసిన ఓటర్ల జాబితానే నిదర్శనమని అన్నారు. దేశంలో సమ సమాజ నిర్మాణం కోసం పార్టీ శ్రేణులు సీతారాం రాయచూరు ఉద్యమస్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కనకం వెంకటేశ్వర్లు, ఎస్.కె హుస్సేన్, వీరన్న, భాషా, రాము, కాశిరెడ్డి వినోద, వీరయ్య, ప్రభాకర్, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు....

లౌకిక విలువల కోసం నిరంతరం పోరాడిన గొప్ప రాజకీయ నాయకులు సీతారాం ఏచూరి అని సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై స్పష్టమైన, నిర్దిష్టమైన లక్ష్యం కలిగి ఉన్న ఆయన తన యావత్ జీవితాన్ని ప్రజా పోరాటాలకు అంకితం చేశారని చెప్పారు. ప్రస్తుత రాజకీయాలలో ఆయన

## కామారెడ్డి లో బీసీ రిజర్వేషన్ సింహగర్జన సభ వాయిదా..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 15న బిసి డిక్లరేషన్ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే సింహ గర్జన సభను వాయిదా వేస్తున్నట్లు రాష్ట్ర టిపిసిసి శుక్రవారం ప్రకటించింది. ఇటీవల భారీ వర్షాలతో కామారెడ్డి జిల్లా అతలాకుతలం అయిన విషయం తెలిసిందే. ప్రస్తుతం నాలుగైదు రోజులు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో సభను తాత్కాలికంగా వాయిదా వేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగనన చేసి అత్యధికంగా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే విధంగా బిల్లులు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బిల్లును ఆమోదించలేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. గత ఎన్నికల్లో ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి బిసి డిక్లరేషన్ 42 శాతం కు కట్టుబడిందని అన్నారు. ఈ విషయంపై కామారెడ్డిలో ఈ నెల 15 నిర్వహించి బీసీ సింహ గర్జన సభలో ప్రజలకు విస్తృతంగా తెలియజేయడానికి సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భారీ వర్షాల కారణంగా ఈ సభను మరోసారి అధికారికంగా ప్రకటిస్తామని టిపిసిసి ప్రకటించింది.

## వరద బాధితులకు మల్లెల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆహారం అందజేత....





**ఆలేరు సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** గురువారం నాడు కురిసిన భారీ వర్షంతో తమ నివాసాలు నీట మునగడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకు యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని 11, 12 వార్డులకు చెందిన నిర్వహసితులకు మల్లెల ఫౌండేషన్ అధినేత, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షులు మల్లెల శ్రీకాంత్ భోజన సదుపాయం కల్పించారు. నిర్వాసితుల కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## పిడబ్ల్యుడి రోడ్డు నుండి మంథని దేవుని పల్లి రోడ్డును పరిశీలించిన మంత్రి సీతక్క..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లాలో గత నెలలో కురిసినటువంటి భారీ వర్షాలకు గాను రోడ్లకు భారీ నష్టం జరిగినందున రోడ్ల పునరుద్ధరణ లో భాగంగా శుక్రవారం జరిగినటువంటి తనిఖీ లో పాల్వంచ మండలంలోని పిడబ్ల్యుడి రోడ్డు నుండి మంథని దేవునిపల్లి వరకు గల రోడ్డును పిఆర్ మంత్రి సీతక్క , ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ పరిశీలించారు. సి ఈ పి ఆర్ సమత ఇందులో భాగంగా పి ఆర్ ఈ ఈ దుర్గాప్రసాద్ డిప్యూటీ ఈ ఈ స్వామి దాసులు పాల్గొన్నారు.

## ఫిజియోథెరపిస్టులు మెడికల్ డాక్టర్లు కాదు డి జి హెచ్ ఎస్...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** ఫిజియోథెరపిస్టులు మెడికల్ డాక్టర్లు కాదని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ (డీజీహెచ్ఎస్) స్పష్టం చేసింది. వారి పేర్ల ముందు 'డాక్టర్' అనే పదాన్ని వాడరాదని హెచ్చరించింది. అలా చేస్తే ఇండియన్ మెడికల్ డిగ్రీస్ యాక్ట్ - 1916 ఉల్లంఘన అవుతుందని డీజీహెచ్ఎస్ డాక్టర్ సునీత శర్మ సెప్టెంబర్ 9న జారీ చేసిన లేఖలో పేర్కొన్నారు. ఫిజియోథెరపిస్టులు వ్యాధులను స్వయంగా నిర్ధారించలేరని, ప్రైమరీ కేర్ ప్రాక్టీస్ చేయరాదని ఆమె తెలిపారు.

## కుమ్మర సంఘం ఏకగ్రీవ ఎన్నిక...



**యాదగిరిగుట్ట సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట మండలంలోని బహుపేట మధిర గ్రామపంచాయతీ కుమ్మరిగూడెంలో శుక్రవారం నాడు తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం నేతృత్వంలో సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్, ప్రధాన కార్యదర్శి దరిపెల్లి ప్రవీణ్ కుమార్ లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ కుమ్మర్లు అన్ని రంగాలలో అభివృద్ధి చెందినప్పుడే కుమ్మర సామాజిక వర్గం అభివృద్ధి చెందుతుందని అన్నారు. పాలక ప్రభుత్వాలు కుమ్మరుల అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని కోరారు. అనంతరం నూతన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతన అధ్యక్షులుగా పారెల్లి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా గంగాధరి సాగర్, కోశాధికారిగా పారెల్లి శ్రీనివాసులను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. నాయకులు పారెల్లి మల్లయ్య, సత్తయ్య, పెద్దులు, రాములు, కృష్ణ, శ్రీకాంత్, గణేష్, కృష్ణ, కుమ్మర సామాజిక వర్గం నాయకులు, తదితరులు పాల్గొన్నారు....

## విశ్వనాథాన్ని సన్మానించిన పలువురు....



**ఆలేరు సెప్టెంబర్ 12. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలంలోని కొలన్పాక గ్రామానికి చెందిన ప్రముఖ పాత్రికేయులు బైరి విశ్వనాథం గౌడ్ ను సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఇటీవల నియమితులైన సందర్భంగా శుక్రవారం నాడు మాజీ ఎంపీటీసీ సభ్యులు, సీనియర్ గౌడ సంఘం నాయకులు నెమలి రాజయ్య, సర్వాయి పాపన్న ముకుదెబ్బ ఆలేరు మండల అధ్యక్షులు పోతుగంటి సంపత్, ప్రధాన కార్యదర్శి దూడల సాగర్, బహుజన నాయకులు సంజన శంకర్ లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విశ్వనాథం గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవిని అప్పగించిన వ్యవస్థాపక అధ్యక్షులు జక్కె వీరస్వామి గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. మద్యం దుకాణాలలో గీతా కార్మికులకు 25 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. గీత కార్మికులందరికీ కాటమయ్య రక్షణ కవచాలు (మోకులు) అందించి, ప్రమాదాల నివారణకు ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. గీతా కార్మికులకు పెండింగ్లో ఉన్న ఎక్స్గ్రేషియాలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. గత శాసనసభ ఎన్నికలకు ముందు ప్రకటించిన మేనిఫెస్టోలో 10 లక్షల రూపాయలు గీత కార్మిక కుటుంబాలకు ఇస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలని అన్నారు. గీత కార్మికుల హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు....

## ఈఎంఐ కట్టలేదా? ఇక మీ ఫోన్ లాక్.. కొత్త నిబంధనలకు ఆర్బీఐ కసరత్తు..!

లోన్ కట్టకపోతే ఫోన్లు లాక్ చేసేందుకు ఆర్బీఐ సన్నాహాలు..

చిన్న రుణాల రికవరీ కోసం కొత్త మార్గదర్శకాలు..

గతంలో నిలిపేసిన విధానానికి మళ్లీ పచ్చజెండా..

వినియోగదారుడి అనుమతి తప్పనిసరి, డేటాకు రక్షణ..

బజాజ్ ఫైనాన్స్ వంటి సంస్థలకు ప్రయోజనం..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** ఈఎంఐపై మొబైల్ ఫోన్ కొనుగోలు చేసిన వారు బకాయిలు చెల్లించడంలో విఫలమైతే, వారి ఫోన్లను దూరం నుంచే లాక్ చేసేందుకు రుణ సంస్థలకు అనుమతి ఇవ్వాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) యోచిస్తోంది. మొండి బకాయిలను తగ్గించే లక్ష్యంతో ఈ మేరకు కొత్త మార్గదర్శకాలను సిద్ధం చేస్తున్నట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. దేశంలో చిన్న మొత్తాల రుణాల ఎగవేతలు పెరుగుతున్న నేపథ్యంలో వాటిని అరికట్టేందుకు ఆర్బీఐ ఈ చర్యలు చేపడుతోంది. గతంలో కొన్ని ఫైనాన్స్ కంపెనీలు అనుసరించిన ఈ విధానాన్ని ఆర్బీఐ గతేడాది నిలిపివేసింది. అయితే, ఇప్పుడు రుణ సంస్థలతో సంప్రదింపులు జరిపి, పటిష్ఠమైన నిబంధనలతో కూడిన మార్గదర్శకాలను తన 'ఫెయిర్ ప్రాక్టీసెస్ కోడ్'లో చేర్చనుంది. రాబోయే కొద్ది నెలల్లోనే ఈ కొత్త నిబంధనలు వెలువడే అవకాశం ఉంది.

## కనగల్ మండలం షాబుల్లాపురం గ్రామంలో దారుణం..!

గ్రామానికి చెందిన దళిత మైనర్ బాలిక పై అత్యాచారం...

పోక్సో కేసు నమోదు చేసిన కనగల్ పోలీసులు..

స్థానిక సమాచారంపై వివరాలు ఇలా...



**సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** గణేష్ నిమజ్జన శోభాయాత్రను చూడడానికి వచ్చిన మైనర్ బాలికపై కన్నేసిన సుఖేందర్ అనే కామాంధుడు...ఫోన్ నెంబర్ చూపిస్తూ తనకి ఫోన్ చేయాలని సైగలు...బాలిక నిరాకరించడంతో నోరును మూసి పక్కనే ఉన్న బాత్రూంలో తీసుకెళ్లి బలాత్కారం చేసిన రాక్షసుడు...బాలిక అరుపులతో గమనించిన తల్లిదండ్రులు...ఉన్మాదుడి వెంట వచ్చిన మన్నెం రాంబాబు, సోమ చందు స్నేహితులు బాలిక కుటుంబ సభ్యులపై దాడికి పాల్పడినప్పుడు తప్పించుకొని పారిపోయిన నిందితుడు సుఖేందర్...కనగల్ పోలీసులకు దళిత మైనర్ బాలిక కుటుంబ సభ్యుల ఫిర్యాదు...కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసిన కనగల్ పోలీసులు...నిందితుడు సుఖేందర్ పై పోక్సో కేసు నమోదు చేసినట్టు సమాచారం...పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది...!

## నీట మునిగిన పలు ప్రాంతాలను, సందర్శించిన ప్రభుత్వ విప్ బీర్ల ....





**ఆలేరు సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు పట్టణంలో గురువారం నాడు కురిసిన వర్షంతో పట్టణంలోని రంగనాయకుల ఆలయం, బ్రహ్మంగారి ఆలయం, 11, 12 వ వార్డులో సమీపంలో ఉన్న బైరామ్ కుంట తెగిపోవటం ఇల్లు నీట మునిగిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య రాత్రి సమయాన్ని సైతం లెక్కచేయకుండా, హుటకహుటిన నీట మునిగిన ప్రాంతంలో సందర్శించారు. పలు ఇళ్లల్లో ఉన్న ప్రజలను మందలించి, పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన అధికారులను అప్రమంతం చేసి, ప్రజలకు ఎలాంటి నష్టం కలగకుండా చూడాలని ఆదేశించారు. అవసరమైతే వారిని ఇతర ప్రదేశాలకు తరలించాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు ఫోన్ చేసి వీరికి రెండు మూడు రోజులపాటు కావలసిన ఆహార పదార్థాలను అందజేయాలని సూచించారు. కొన్ని ప్రాంతాలలో నీళ్లు సులువుగా వెళ్లేందుకు జెసిబి సహాయంతో కాలువను తీయించారు. ఆలేరు పట్టణంలో ఇలాంటి సంఘటన జరగడం చాలా బాధాకరమన్నారు. భవిష్యత్తులో జరగకుండా ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు సాగుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలేరు యాలాద్రి, తహసిల్దార్ ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు....

## తెలంగాణ ప్రభుత్వం భూభారతి కార్యక్రమంలో భాగంగా నూతనంగా GPO గా నియమించబడి



**మునుగోడు మండలం సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** రత్తిపల్లి గ్రామానికి గ్రామ పరిపాలన అధికారి (%ఖూ%) గా నియమించబడి .... నేడు బాధ్యతలు స్వీకరించిన లింగయ్య గారికి శాలువా కప్పి సన్మానిస్తున్న రత్తిపల్లి మాజీ సర్పంచ్ మాధగోని రాజేష్ గౌడ్ గ్రామంలో గౌరవ శాసనసభ్యులు టైగర్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ప్రభుత్వ పథకాలు మరియు రైతుల రెవిన్యూ పరమైన అవసరాల కొరకు అందుబాటులో ఉంటూ...ప్రజలకు సలహాలు ఇస్తూ రెవెన్యూ పరమైన ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించడం జరిగింది...ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ మరియు ఫీల్డ్ అసిస్టెంట్ సుదర్శన్ పాల్గొన్నారు..

## సామ్రాజ్యవాదానికి, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడమే సీతారాం ఏచూరికి నిజమైన నివాళులు

సిపిఎం నాయకులు పిలుపు...





**ఆలేరు సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న మతోన్మాద విధానాలకు తోడుగా అమెరికన్ సామ్రాజ్యవాద విధానాలను దేశంలోకి తీసుకువచ్చి, దేశ ప్రజలపై ముప్పెట దాడి చేస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం అన్నారు. శుక్రవారం నాడు సిపిఎం జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు పట్టణ కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో సామ్రాజ్యవాదంతో ఎదురవుతున్న సవాళ్లు అనే అంశంపై నిర్వహించిన సెమినార్కు పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ అధ్యక్షత వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సామ్రాజ్యవాద ధోరణి కలిగిన అమెరికా, యుద్ధాల పేరుతో ప్రపంచంలో అనేక దేశాల మధ్యన చిచ్చు పెట్టి, తమ ఆయుధాలను అమ్ముకుంటుందని అన్నారు. ప్రపంచంలోనే ప్రజల రక్త మాంసాలతో తమ ఖజానా నింపుకోవడమే అమెరికా లక్ష్యంగా పనిచేస్తుందని ఆరోపించారు. ప్రపంచంలో ఎక్కడ యుద్ధం జరిగిన అక్కడ అమెరికన్ కంపెనీల ఆయుధాల శబ్దం వినిపిస్తుందని చెప్పారు. పాలస్తీనా, ఇరాన్, ఇజ్రాయిల్, రష్యా, ఉక్రెయిన్, దేశాలలో అనేకమంది సాధారణ ప్రజలు, సైనికులు యుద్ధం వలన మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండవసారి అధికారంలోకి వచ్చిన ట్రంప్ తారీఫ్ ల పేరుతో దేశంలోని అనేక దేశాలను తమ చెప్పు చేతుల్లోకి పెట్టుకునేందుకు బ్లాక్ మెయిల్ చేస్తున్నారని మండిపడ్డారు. పేద, అభివృద్ధి చెందుతున్న వర్తమాన దేశాలను దివాళి చేసే విధంగా ట్రంప్ టారీఫ్ లు పెడుతూ ఆ దేశాలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. భారతదేశ పై 50% టారిఫ్ వలన రెండు లక్షల 60 వేల కోట్ల భారం దేశ ప్రజలపై పడుతుందని వివరించారు. ఈ విధానాల వల్ల దేశ ఆర్థిక ప్రగతి మందగించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అమెరికా సామ్రాజ్యవాద ధోరణికి తలొగ్గి, లోకబోయిష్టమైన విదేశీ విధానం తీసుకువచ్చి గత 11 సంవత్సరాల లో దేశం అన్ని రంగాలలో అధోగతి పాలు అయ్యిందని ఆరోపించారు. సామ్రాజ్యవాదం ధోరణి తలకెక్కిన ట్రంపు భారతదేశం, పాకిస్తాన్ మధ్య యుద్ధ సమయంలో కల్పించుకుని భారత దేశ సర్వభౌమాధికారాన్ని తక్కువ చేసే విధంగా ప్రపంచ దేశాలకు చాటిచెప్పుతూ, విదేశాల మధ్య సహజకు ప్రయత్నించినట్లు చెప్పుకొని, పాకిస్తాన్ కు మాత్రం తన ఆయుధ సరఫరా, ఆర్థిక సహకారాలు అందించి, భారతదేశంలో ఉసిగొల్పిన పద్ధతిని దేశ ప్రజలందరూ నిరసించారని తెలిపారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషించే విధంగా ప్రవర్తిస్తున్న పాకిస్తాన్ విదేశాంగ మంత్రి హాసీం మునీరును వైట్ హౌస్ కు పిలిచి రాచ మర్యాదలు చేయడంతో అమెరికా నిజస్వరూపం బట్టబయలు అయిందని అన్నారు. సీతారాం ఏచూరి సామ్రాజ్యవాధానికి సంబంధించిన అనేక సందర్భాలలో అమెరికా విధానాలను ఎండగడుతూ, అమెరికా విష కౌగిలి నుండి భారతదేశం దూరంగా ఉండాలని సూచించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అమెరికన్ సామ్రాజ్యవాదం తన మిత్రులను గమనించే విధంగా ఉంటుందని నిరంతరం హెచ్చరించే వారిని అన్నారు. అమెరికన్ సామ్రాజ్యవాదానికి, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడమే సీతారాం నేచర్ కి మనం అందించే నిజమైన నివాళులు అని అన్నారు. ముందుగా సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు జూకంటి పౌల్, నల్లమాస తులసయ్య, పిక్క గణేష్, మోరిగాడి రమేష్, వడ్డేమాన్ బాలరాజు, ఘనగాని మల్లేశం, చౌడబోయిన యాదగిరి, మొరిగాడి చంద్రశేఖర్, చేన్న రాజేష్, మోరిగాడి అజయ్, గ్యార భాస్కర్, అశోక్, అంజయ్య, యాసారపు ప్రసాద్, బర్ల సిద్దులు, పారుపల్లి సత్తయ్య, గొడుగు దాసు, దండు ఐలయ్య, ఎండి ఖలీల్, ఎండి మతీన్, ఘనగాని రాజు, కిష్టయ్య, చెక్క పరుశరాములు, తదితరులు పాల్గొన్నారు....

## సీతారాం ఏచూరి స్ఫూర్తితో మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా ఉద్యమించాలి




సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

**సూర్యాపేట, సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** సిపిఎం మాజీ అఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి స్ఫూర్తితో మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో సిపిఎం మాజీ అఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి ని నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ రాజకీయ రంగంలో కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు యోధుల్లో ఒకరు కామ్రేడ్ సీతారాం ఏచూరి అని అన్నారు.మార్క్స్ సిద్ధాంతాన్ని భారత దేశ పరిస్థితుల కనుగుణంగా అన్వయింపజేసి దోపిడి, పీడన,కుల వివక్ష, అంటరానితనం ఉన్నంతవరకు ఎర్రజెండా ఎప్పుడు పేదలకు ఆచరించుకొని వర్గ పోరాటాల ద్వారానే భారత దేశ సమస్యలు పరిష్కారమైతావని దేశవ్యాప్తంగా అనేక ఉద్యమాలకు దిక్సూచిగా నిలబడిన మేధావి సీతారాం ఏచూరి అని అన్నారు. భారత రాజ్యాంగ మౌలిక విలువలు అయిన ప్రజాస్వామ్యం, లౌకికవాదం,ఫెడరలిజం, సామాజిక న్యాయం, సమానత్వం,భారత రాజ్యాంగ రక్షణకై అనేక ఉద్యమాలు నడిపిన వ్యక్తి అని అన్నారు. మతోన్మాద శక్తులు దేశంలో కుల,మత ప్రతిపాదన ప్రజలను విడగొట్టి అనేక విధ్వంసాలు సృష్టించాలనుకున్న ప్రతిసారి పార్టీ శ్రేణులను ఐక్యపరిచి మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాటాలకు రూపకల్పన చేశారన్నారు. ప్రపంచంలో ఉన్న సోషలిస్టు దేశాలలో కలియతిరిగి ఆర్థిక సంక్షోభాలు ఎదుర్కొంటున్న దేశాలకు వామపక్ష ఆలోచనలను నూరిపోసిన గొప్ప మేధావి ఏచూరి అన్నారు.విద్యార్థి దశ నుంచే వామపక్ష ఆలోచనలను వంట పట్టించుకొని సిపిఎం పార్టీలో అంచలంచలుగా ఎదుగుతూ అఖిల భారత స్థాయిలో జాతీయ కార్యదర్శిగా పనిచేస్తూ అకాల మరణం చెందడం సిపిఎం పార్టీకి తీరని లోటు అని అన్నారు. పార్లమెంటు రంగంలో రాజ్యసభ సభ్యులుగా ఉండి దేశ పరిస్థితులపై సంపూర్ణ అవగాహన పెంచుకొని ప్రజల సమస్యలపై ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పార్లమెంటులో అనేక సందర్భాలలో గళం విప్పారని, ఆయన వాక్చాతుర్యం ఇతర ప్రతిపక్షాలు కూడా మెచ్చుకొని విధంగా ఉండేది అన్నారు. ప్రజా పోరాటాలలో భాగస్వామ్యం అయ్యేవారని సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పాటు చేసే సందర్భాలలో సీతారాం ఏచూరి ప్రతిపక్షాలను సమన్వయంతో ఐక్యపరిచేవారని సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పాట్లులో కీలక పాత్ర పోషించారని అన్నారు. రాబోయే కాలంలో సీతారాం ఏచూరి ఆశించి నడిచిన మార్గంలో ప్రజల సమస్యల పరిష్కారం కై వర్గ పోరాటాలు నిర్వహిస్తూనే సమ సమాజ స్థాపన కై నిరంతరం ఉద్యమాలు కొనసాగిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నమ్మాలి వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, నాగారపు పాండు, మట్టి పెల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏక లక్ష్మి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్ రెడ్డి, బుర్ర శ్రీనివాస్, ఎల్గూరి గోవింద్, పులుసు సత్యం, జె నరసింహారావు, వేల్పుల వెంకన్న, వీరబోయిన రవి, కొప్పుల రజిత, పల్లె వెంకట్ రెడ్డి,మద్దెల జ్యోతి, బెల్లంకొండ సత్యనారాయణ, షేక్ సైదా, మేకన బోయిన శేఖర్, బచ్చల కూర స్వరాజ్యం కందగట్ల అనంత ప్రకాష్, దుగ్గి బ్రహ్మం, నాయకులు సిరికొండ శ్రీను, పిండిగా నాగమణి, వల్లపు దాసు సాయికుమార్, మేరెడ్డి కృష్ణారెడ్డి, వజా శ్రీనివాస్, పోసాబోయిన హుస్సేన్, ఇట్ట మల్ల స్టాలిన్, బాలు నాయక్, వట్టపు సైదులుతదితరులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలి



**సూర్యాపేట, సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** సనాతన ధర్మాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని హిందూ ఫౌండర్ ప్రెసిడెంట్ బీరెల్లి చంద్రారెడ్డి గురూజీ అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రం బాలాజీ గార్డెన్స్ లో రాచర్ల కమలాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సెప్టెంబర్ 14 బాలాజీ గార్డెన్ లో సనాతన ధర్మ పరిరక్షణ అలయెన్స్ కమిటీ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక సాధకులు, స్వామీజీలు పీఠాధిపతులు వస్తున్నారని తెలిపారు. క్రిస్టియన్స్, మహమ్మదీయులు, అందరూ మతమార్పిడిని ప్రోత్సహిస్తున్నారని అన్నారు. తమిళనాడులో కూడా హిందువుల మీద విష ప్రచారం జరుగుతుందని వీటన్నిటిని అరికట్టే బాధ్యత మనందరిపై ఉంటుందని అన్నారు. హిందువులందరినీ చైతన్య పరచడమే ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమానికి 500 మంది భక్తులు వస్తున్నారని అన్నారు. అలాగే కొన్ని డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, సుధాకర్ పివిసి అధినేత మీలా మహదేవ్, తోట శ్యామ్, శ్రీదేవి, సలిగంటి వీరేంద్ర, చలమల నరసింహ, రెంటల సతీష్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొండలు కలిసిన బీర్ల....



**ఆలేరు సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖను శుక్రవారం నాడు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆమె కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జ్ఞాన సరస్వతి ఆలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాల గోడప్రతులను ఆవిష్కరించారు. అనంతరం యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధిపై కులంకుశంగా చర్చించారు....

## బీసీలకు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం

బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్...





**రంగారెడ్డి సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షులు,వ్యవస్థాపక అధ్యక్షుడు బోడె రామచందర్ బీసీ సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచందర్ యాదవ్ శుక్రవారం బంజారాహిల్స్ లోని బీసీవై పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీసీలు వెనకబడి ఉన్నారని అందుకు అసెంబ్లీలో 42 శాతం రిజర్వేషన్ అమలయ్యే వరకు సంఘటితంగా పోరాడడానికి బాధ్యత ఎంతైనా ఉందని ఆయన అన్నారు. బిసి ప్రజలను ఐక్యం చేసి నాయకత్వ లక్షణాలను పెంపొందింప చేసి బీసీల హక్కుల కోసం బీసీల రాజాధికారం కోసం పోరాడేలా సైనికులను తయారు చేసుకోవాలన్నారు. అత్యధిక జనాభా ఉన్న బీసీలు ఈ తరం వరకు కూడా వెనుకబడే ఉన్నామని రాబోయే తరాల వారికైనా మన హక్కులను సాధించి పెట్టాలని అందుకు అందరం కలిసికట్టుగా పోరాడాలన్నారు .బీసీవై పార్టీని స్థాపించి బిసి నాయకులను ఎంఎల్ఏ లను ఎంపీలను తీర్చిదిద్దాలని ఆయన ఆకాంక్షించారు. బోడె రామచందర్ యాదవ్ దానికి స్పందిస్తూ బీసీలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా బలోపేతం చేసి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎమ్మెల్యేలుగా వివిధ నాయకులుగా తీర్చిదిద్దుతుందని హామీ ఇచ్చారు. వీరితోపాటు వికారాబాద్ జిల్లా కన్వీనర్ శంకర్ యాదవ్ వికారాబాద్ నియోజకవర్గ కన్వీనర్ శ్రీశైలం యాదవ్, మేడ్చల్ జిల్లా యాదవ సంఘం నాయకులు రాజశేఖర్ యాదవ్, పద్మశాలి సంఘం కన్వీనర్ రాజేందర్ నేత, ముదిరాజ్ సంఘం శ్రీశైలం, వికారాబాద్ మండల కన్వీనర్ యాదగిరి యాదవ్ మండల కన్వీనర్ సుధాకర్ యాదవ్ మరియు బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు..

## తెలంగాణలో ఇక సులభంగా కుల ధ్రువీకరణ పత్రాల జారీ..!!



**హైదరాబాద్ సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** కుల ధ్రువీకరణ పత్రాలను సులభంగా పొందేలా 'మీ సేవ' నూతన ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. బీసీ, ఎస్టీ, ఎస్సీ వర్గాలకు చెందిన పౌరులు(ప్రత్యేక కేసులు మినహా) ఇప్పుడు మీ సేవ కేంద్రాల్లో నేరుగా కుల ధ్రువీకరణ పత్రాలను పొందవచ్చు.గతంలో ప్రతి దరఖాస్తుకు కొత్తగా తహసీల్దార్ ఆమోదం పొందాల్సిన అవసరం ఉండేది. దీనివల్ల ధ్రువీకరణ పత్రాలు పొందడంలో జాప్యం ఏర్పడుతుండడంతో.. ఈ సమస్యను నివారించడానికి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాలతో.. మీ సేవ విభాగం దీనిపై దృష్టిపెట్టింది. సీసీఎల్ఏ, బీసీ సంక్షేమ, ఎస్సీ సంక్షేమ, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ అధికారులు, తహసీల్దార్‌లతో పలు దఫాలుగా సమావేశాలు నిర్వహించిన అనంతరం తాజా మార్పులు చేపట్టారు. ప్రయోగాత్మకంగా ఈ మార్పును 15 రోజుల క్రితం అమల్లోకి తెచ్చారు. ఇప్పటికే 17,571 మంది ఈ సేవను విజయవంతంగా పొందారు. ప్రతి సంవత్సరం దాదాపు 20 లక్షల మంది కుల ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేస్తుంటారు. కొత్తగా జారీ చేసే సర్టిఫికెట్‌లో.. గతంలో ఆమోదించిన అధికారి వివరాలు, తిరిగి జారీ తేదీ ఉంటాయి. ప్రత్యేక కేసుల్లో(ఉదాహరణకు హిందూ ఎస్సీ నుంచి క్రైస్తవ మతంలోకి మారిన వ్యక్తి బీసీ-సీ కిందకు వస్తే.. జీవో ఎంఎస్ నం.3, తేదీ 9.9.2020 ప్రకారం) దరఖాస్తును గత ప్రక్రియ ప్రకారం ఆమోదం కోసం పంపిస్తారు.

**సేవను ఎలా పొందాలంటే...**

పాత సర్టిఫికెట్ నంబర్ తెలిస్తే: మీ సేవ కౌంటర్‌లో ఆ నంబర్‌ను అందించడం ద్వారా కొత్త ప్రింటవుట్ పొందవచ్చు.నంబర్ తెలియకపోతే: మీ సేవ సిబ్బంది మీ జిల్లా, మండలం, గ్రామం, ఉప-కులం, పేరు ఆధారంగా శోధిస్తారు. మరిన్ని వివరాల కోసం మీ సేవ వెబ్‌సైట్‌ను లేదా సమీపంలోని మీ సేవ కేంద్రాన్ని సంప్రదించవచ్చని మీ సేవ కమిషనర్ రవికిరణ్ తెలిపారు.

## ముంపు నివారణ కోసం ప్రత్యేక కాలువలు నిర్మించి, భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

సిపిఎం డిమాండ్...


8 అఖండ భూమి
వరద ముంపు నివారణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.
సిపిఎం డిమాండ్...

**ఆలేరు సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలోని రంగనాయక ఆలయం ప్రాంతంలోని పంపు నివారణకు పెద్దమ్మ ఆలయం నుండి ఈదమ్మ ఆలయం వరకు వరద కాలువ నిర్మాణం చేపట్టి, సమస్య తలెత్తకుండా చూడాలని అనేకసార్లు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఎలాంటి స్పందన లేదని సిపిఎం పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ అన్నారు. గురువారం నాడు కురిసిన భారీ వర్షానికి పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు జలమయమై, ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ పట్టణంలోని పెద్దమ్మ ఆలయం నుండి ఈరమ్మ ఆలయం వరకు వరద కాలువ నిర్మాణం చేపట్టి, ముంపు ప్రాంతానికి శాశ్వత పరిష్కారం చేపట్టాలని డిమాండ్ చేశారు. గత పది రోజుల క్రితం కూడా వరద కాలువ నిర్మాణ శంకుస్థాపన శిలాఫలకం వద్ద, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. వెంటనే వరద కాలువ నిర్మాణం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. వరద కాలువ నిర్మాణం పూర్తి చేయకుంటే ఈ ప్రాంతం వరద ముంపుకు గురవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ముంపు ప్రాంతాన్ని రక్షించేందుకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు....

## సబ్ స్టేషన్ లో మరమ్మత్తులు చేస్తున్న విద్యుత్ అధికారులు





**ఆలేరు సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలో గురువారం నాడు కురిసిన భారీ వర్షానికి ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో గల 33 లెవెల్ కెవి సబ్ స్టేషన్ లో ఏర్పడిన అంతరాయాలను తొలగించి, విద్యుత్ సరఫరాను క్రమబద్ధీకరించేందుకు ఏఈ మిట్ట వెంకటేష్ నేతృత్వంలో విద్యుత్ అధికారులు మరమ్మత్తులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ రాజేందర్ రెడ్డి, వేణుగోపాల్, కృష్ణారెడ్డి, గంటపోగు రమేష్ కుమార్, తానేష్, గూడా వేణుగోపాల్ రెడ్డి, లైన్మెన్లు, జేఎల్ఎంలు బీజాని శ్రీకాంత్, బైరపాక శ్రీను, దూడల సాయికిరణ్, తదితరులు పాల్గొన్నారు....

## మంత్రి తుమ్మలను కలసిన ప్రభుత్వ విప్



**ఆలేరు సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును శుక్రవారం నాడు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య ఆలేరు నియోజకవర్గానికి ఎక్కువ శాతం యూరియా ను పంపిణీ చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి తుమ్మల ఎక్కువ శాతం యూరియాను ఆలేరు రైతుల సౌకర్యార్థం పంపిణీ చేస్తానని హామీఇచ్చారు...

## ప్రజల పక్షాన నిలబడిన సురవరం లేని లోటు తీర్చలేనిది


ప్రభుత్వ విప్ బీర్ల...





**భువనగిరి సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** నిరంతరం ప్రజా పోరాటాలకు నాయకత్వం వహిస్తూ, ప్రజా పోరాటాల ఊపిరిగా జీవించిన సిపిఐ అఖిల భారత మాజీ కార్యదర్శి, నల్లగొండ మాజీ ఎంపీ సురవరంసుధాకర్ రెడ్డి లేని లోటు పేద ప్రజలకు తీర్చలేనిదని ప్రభుత్వ విప్ , ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించిన సంస్మరణ సభకు ఆయన హాజరై, సుధాకర్ రెడ్డి చిత్రపటానికి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డితో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అయిలయ్య మాట్లాడుతూ ధనిక కుటుంబంలో పుట్టిన అతడు పేదల పక్షాన నిలిచాడని కొనియాడారు. అజాత శత్రువుగా నమ్మిన సిద్ధాంతం కోసం కష్ట పడ్డ నాయకుడిగా ప్రజాల హృదయాల్లో నిలిచారని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు రాజీవ్ గృహకల్పలో వార్డు సభ్యులు లేరు...?



**రంగారెడ్డి సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** శేరిలింగంపల్లి 106 డివిజన్లోని రాజీవ్ గృహకల్పలో నూతన ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు వార్డు సభ్యులు లేక పాపి రెడ్డి కాలనీ, రాజీవ్ గృహకల్ప కాలనీలవాసులు ఇబ్బందులకు గురవుతున్నారని సమాచారం, కాంగ్రెస్ పార్టీ నుండి మహిళా అధ్యక్షురాలిగా పని చేస్తున్న మల్లెల జయ చర్యలు తీసుకొని నూతన వార్డు సభ్యురాళ్లను ఎన్నుకోవాలని, సంవత్సరాలు గడుస్తున్నా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు, ఇలాంటి నిర్లక్ష్యంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు, ఇలాంటి సమస్యల వల్లనే పార్టీ దెబ్బతింటుందని, వెంటనే చర్యలు తీసుకొని శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ తో చర్చించి వాటర్ కమిటీతోపాటు నూతన కమిటీలు వేసి ప్రజలకు సమస్యల కోసం పోరాడే మహిళా అధ్యక్షురాలుగా ఉండాలని ప్రజలు పేర్కొన్నారు

## నలుగురు వ్యక్తులకు 5 సంవత్సరాల 45 రోజుల జైలు శిక్ష.

వ్యక్తిపై భౌతిక దాడి, తీవ్ర గాయాలు కలుగజేసిన కేసులో నేరస్తులుగా గుర్తించి తీర్పు వెల్లడించిన హుజూర్నగర్ కోర్టు.

**సూర్యాపేట, సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** నేరాలకు పాల్పడితే ఏనాటికైనా జైలు శిక్షలు తప్పవు అని, ఎంతటివారైనా చట్టం నుండి తప్పించుకోలేరు జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ తెలిపారు, ప్రతి ఒక్కరు చట్ట పరిధిలో నడుచుకోవాలని సమస్యలు వస్తే సామరస్యంగా పరిష్కరించుకోవాలని పెద్దలను పోలీస్ స్టేషన్లను ఆశ్రయించాలి క్షణికావేశంలో నేరాలకు పాల్పడకూడదు అని అన్నారు, జిల్లా పోలీస్ శాఖ పోలీస్ ప్రజా భరోసా ద్వారా గ్రామాలలో ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్నామని తెలిపారు.

**కేసు వివరాలు :** 2018 సంవత్సరం మార్చి నెలలో రాత్రి నలుగురు వ్యక్తులు కలిసి గరిడేపల్లి మండలం లుంభ తండా కు చెందిన వ్యక్తి పై మండల పరిధి లుంబ తండా మరియు సోమ్లా తండా కు చెందిన నలుగురు వ్యక్తులు రాత్రి సమయంలో పథకం ప్రకారం దాడి చేసి తీవ్రంగా కొట్టి తీవ్ర గాయాలు కలగజేసినందుకుగాను ఫిర్యాదు దారి ఇచ్చిన ఫిర్యాదు పై గరిడేపల్లి పోలీస్ స్టేషన్ నందు దాడి కేసు నమోదు చేయడం జరిగినది. కేసు విచారించి నలుగురుని నిందితులుగా చేర్చి అప్పటి కేసు దర్యాప్తు అధికారి ఎస్సై సైదులు కేసు నేర అభియోగ పత్రాలను కోర్టుకు సమర్పించడం జరిగినది. ఈ కేసును ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ కోర్టుకు బాధితులను, సాక్షులను, నిందితులను సకాలంలో హాజరుపరిచరు వాదనలు వినిపించడం జరిగినది. ఈ కేసులో సాక్షులను బాధితులను విచారించిన హుజూర్నగర్ సెషన్స్ కోర్టు జడ్జి నిందితులు నలుగురు ఉద్దేశపూర్వకంగా దాడి చేసి గాయపరిచారని నేరం రుజువు కావడంతో నిందితులను నేరస్తులుగా భావించి 5 సంవత్సరాల 45 రోజులు కరగార శిక్ష విధించడం జరిగినది. ఈ కేసులో మొదటి నేరస్తుడు బానోతు శివ వయసు 29 సంవత్సరాలు వృత్తి వ్యవసాయము లంబ తండా గ్రామం, రెండవ నిందితుడు గుగులోతు శంకర్ వయసు 36 సంవత్సరాలు వృత్తి వ్యవసాయం లుంభతండ గ్రామము, మూడవ నిందితుడు గుగులోతు బాలు వయసు 32 సంవత్సరాలు సోమల తండా గ్రామము, నాలుగవ నిందితుడు గుగులోతు చిన్న వయసు 40 సంవత్సరాలు ఈ నలుగురు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా నేరానికి పాల్పడ్డారని గుర్తించి 5 సంవత్సరాల 45 రోజులు జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించిన హుజూర్నగర్ కోర్టు జడ్జి డాక్టర్ ఎం రాధాకృష్ణ తీర్పును వెల్లడించారు. ఈ కేసును బాధితుల తరపున శిలువేరు వెంకటేశ్వర్లు అదనపు పీపీ వాదనలు వినిపించారు. ఎప్పటికప్పుడు కోర్టులతో సమన్వయం చేసుకొని హుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమంద రాజు, గరిడేపల్లి ఎస్సై నరేష్, కోర్టు డ్యూటీ కానిస్టేబుల్స్ సైదులు, రాము, కోర్టు లైజన్ పోలీసు అధికారి హెడ్ కానిస్టేబుల్ రవి బాగా పనిచేశారని జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ అభినందించారు.

## కార్పొరేట్ శక్తుల మూలంగా చిన్న వ్యాపారాలు దెబ్బతింటున్నాయి

స్థానిక వ్యాపారుల దుకాణాలను ప్రజలు ప్రోత్సహించాలి

మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి



**సూర్యాపేట, సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** వ్యాపారంగంలో కార్పొరేట్ శక్తుల ప్రవేశంతో చిన్న వ్యాపారాలు దెబ్బతింటున్నాయని,స్థానికంగా చిన్నచిన్న దుకాణాలు పెట్టుకున్న వాళ్ళు ఆర్థికంగా నష్టపోతున్నారని కాబట్టి ప్రజలు చిన్న దుకాణాలను ఆదరించి వారి వద్దనే వస్తువులు కొనుగోలు చేయాలని మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి రెడ్డి అన్నారు. సూర్యాపేట జ్యువెలరీ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక కావడం హర్షణీయమని ఆయన అన్నారు. శుక్రవారం నాడు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అంతటి విజయ్ గార్డెన్స్ లో జరిగిన జ్యువెలరీ అసోసియేషన్ అధ్యక్షులు అంతటి విజయ్ మరియు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్తక వ్యాపార సంఘాలు ఉద్యోగ సంఘాలలో ఏకగ్రీవం కావాలని వీటిలో రాజకీయ జోక్యం ఉండకూడదని అన్నారు. తాను మంత్రిగా పనిచేసినప్పుడు కూడా ఏనాడు అసోసియేషన్ల ఎన్నికలలో జోక్యం చేసుకోలేదని ఆయన అన్నారు. ఈనాడు ప్రపంచీకరణ కార్పొరేట్ శక్తుల ప్రవేశం మూలంగా చిన్న వ్యాపారాలు దెబ్బతింటున్నాయని ఆయన అన్నారు. పాల వ్యాపారం, కూరగాయల వ్యాపారం, హెయిర్ కటింగ్ సెలూన్లు వంటి వ్యాపారాలు, చిన్న చిన్న వ్యాపారాలలో కూడా నేడు పెద్ద పెద్ద పారిశ్రామికవేత్తలు చొరబడుతున్నారని, ఇది పేదలు, మధ్య తరగతి వారు ఎక్కువగా వుండే భారత్ వంటి దేశాలకు ప్రమాదకరమని ఆయన అన్నారు. మనదేశంలో చిన్న వ్యాపారస్తులు మంచిగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని చెప్పారు. కార్పొరేట్ శక్తుల మూలంగా కులవృత్తులు దెబ్బతింటున్నాయని ప్రపంచీకరణ ఆర్థిక విధానాల మూలంగా మొదట చేనేతరంగం దెబ్బతిన్నదని, తర్వాత వ్యవసాయ రంగ దెబ్బతిన్నదని, చిన్న చిన్న రైతులు నష్టపోతున్నారని ఆయన అన్నారు. కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా జరిగే నిరసనలకు తాను మద్దతిస్తానని ఆయన ఈ సందర్భంగా అన్నారు.. సూర్యాపేట జ్యువెలరీ అసోసియేషన్ సభ్యుల ఐకమత్యంగా పనిచేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వినియోగదారులకు నాణ్యతగల మెరుగైన సేవలు అందజేయాలని అన్నారు. నూతనంగా ఎన్నికైన జ్యుయలరీ అసోసియేషన్ అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులను పలువురు ప్రముఖులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉండ్రుగొండ దేవాలయ కమిటీ చైర్మన్ డాక్టర్ రామ్మూర్తి యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, మాజి వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, మాజి గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్,రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు , పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బూర బాల సైదులు, ఉప్పల ఆనంద్ , అంతటి రాములు, గుణగంటి రాములు, పలువురు మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, జువెలరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మన్యం సింహాద్రి యాదవ్ కోశాధికారి బుర్లే మధుసూదన్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అమెరికన్ రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉద్యమించడమే సీతారాం ఏచూరికి అందించే నిజమైన నివాళులు



**ఆత్మకూర్ ఎం సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** ప్రపంచంలోనే అనేక దేశాలలో తగాదాలు సృష్టించి, తన వ్యాపారమే లక్ష్యంగా పనిచేస్తున్న అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రజలందరూ ఉద్యమించాలని సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం అన్నారు. శుక్రవారం నాడు సిపిఎం అఖిలభారత మాజీ కార్యదర్శి సీతారాం హేచేరి ప్రథమ వర్ధంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడడమే సీతారం ఏచూరి కి అందించే నిజమైన నివాళులు అని అన్నారు. అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ కు మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దాసోహం కావద్దని సూచించారు. సీతారాం ఏచూరి విద్యార్థి దశ నుండే వామపక్ష రాజకీయలకు ఆకర్షితులై ఎస్ఎఫ్ఐ లో చేరారని గుర్తు చేశారు. ఆయన ఎస్ఎఫ్ఐ నాయకులుగా ఢిల్లీలోని జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటీలో యూనివర్సిటీ అధ్యక్షుడిగా, ఎస్ఎఫ్ఐ అఖిలభారత అధ్యక్షులుగా, సిపిఎం పోలో బ్యూరో సభ్యులుగా, కేంద్ర నాయకులుగా పనిచేస్తూ అంచలంచెలుగా తన బాధ్యతలను నిర్వహించి ప్రజల పక్షాన నిలిచిన గొప్ప మార్క్సిస్టు మేధావి అని కొనియాడారు. సామ్రాజ్యవాదం, మతోన్మాదం విషయంలో మార్క్సిస్టు సిద్ధాంతాన్ని మన దేశానికి అనువయింపజేస్తూ, కమ్యూనిస్టుల అవసరాన్ని దశ, దిశా నిర్దేశించారని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులు పునరాశితమై పనిచేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అమెరిక అధ్యక్షులు ట్రంపుకు మోకరిల్లుతున్నారని ఆరోపించారు. అమెరికాకు జూనియర్ భాగస్వామిగా భారతదేశాన్ని మార్చారని మండిపడ్డారు. అమెరికా ఆర్థిక సంక్షేమ నుండి బయటపడడానికి మన దేశంపై రోజుకు కొత్త పద్ధతిలో టారీఫ్ లు విధిస్తూ, తన పెత్తనాన్ని మన దేశంపై చలాయించేందుకు కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రష్యా, ఉక్రెయిన్ పాలస్తీనా, ఇజ్రాయిల్, ఇరాన్, ఇజ్రాయిల్, భారత దేశం, పాకిస్తాన్ దేశాల మధ్యన యుద్ధాలకు ఓసి కలుపుతూ తన ఆయుధ వ్యాపారాన్ని యదేచ్ఛగా కొనసాగిస్తూ, ప్రపంచ శాంతికి విగాదం కలిగిస్తున్నారని ఆరోపించారు. భారత ప్రభుత్వం ఇటీవల అమెరికాతో చేసుకున్న వ్యవసాయ, పాడి ఉత్పత్తుల దిగుమతుల వాణిజ్య ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు రచ్చ గోవర్ధన్, చెరుకు మల్లేశం, పొనగాని బాల నరసింహ, ఏపూరి మహేష్, ఎం వీరయ్య, సత్తమ్మ, ఆర్ సుజాత, వెంకట్ రెడ్డి, సత్తిరెడ్డి, మల్లేశం, బుగ్గ రాములు, నాయిని పుష్ప, తదితరులు పాల్గొన్నారు...

## అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయండి.. భారీ వర్ష సూచన...తెలంగాణ. ఆంధ్రలో







**రంగారెడ్డి సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్ర ప్రదేశ్ ,తెలంగాణలలో మరో ఐదు రోజుల పాటు భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా కొన్ని ప్రాంతాల్లో కుండపోత వర్షం కురిసే అవకాశముందని, అత్యవసరమైతే తప్ప ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని, ఇళ్ల నుంచి పని ఉంటే తప్ప బయటకు రావద్దన్న సూచనలు కూడా చేసింది.ముఖ్యంగా ఉదయం వేళ ఎండతీవ్రత ఉన్నప్పటికీ సాయంత్రానికి క్లౌడ్ బరస్ట్ అయినట్లు కుండ పోత వర్షం కురుస్తుందని, కొన్ని ప్రాంతాల్లో ఫ్లాష్ ఫ్లడ్స్ వచ్చే ముప్పు కూడా ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అధికార యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించింది. వీలయితే జిల్లా కలెక్టర్ కార్యాయాల్లో ప్రత్యేకంగా కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించింది. తెలంగాణలో ఐదు రోజులు...తెలంగాణలో ఐదు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఉపరితల ఆవర్తన ప్రభావంతో వర్షాలు పడతాయని చెప్పింది. అదే సమయంలో హైదరాబాద్ తో పాటు మరికొన్ని ప్రాంతాల్లో క్లౌడ్ బరస్ట్ జరిగే ఛాన్స్ ఉందని కూడా హెచ్చరించింది. ఈరోజు జోగులాంబ గద్వాల్, వనపర్తి, నారాయణపేట, నాగర్ కర్నూలు, మహబూబ్ నగర్, కామారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబాబాబాద్, సూర్యాపేట, నల్లగొండ, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, నిజామాబాద్, నిర్మల్ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని తెలిపింది. హైదరాబాద్ లో మధ్యాహ్నం తర్వాత బయటకు రావద్దని, ఇళ్లలో ఉండాలని కూడా సూచించింది.ఏపీలో ఇక్కడ...ఆంధ్రప్రదేశ్ లోనూ ఐదు రోజుల పాటు భారీ వర్షాలు పడతాయని విశాఖ వాతావరణ శాఖ హెచ్చరించింది. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని కూడా సూచించింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొంది. ఉపరితల ఆవర్తన ప్రభావంతో ఈదురుగాలులతో కూడిన భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని తెలిపింది. పల్నాడు, బాపట్ల, గుంటూరు, ఎన్టీఆర్, ఏలూరు, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. అలాగే తిరుపతి, చిత్తూరు, నంద్యాల, కర్నూలు, నెల్లూరు, ప్రకాశం, కృష్ణా, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, అనకాపల్లి, విశాఖపట్నం, విజయనగరం జిల్లాలో మోస్తరు నుంచి తేలికపాటి వర్షాలు పడతాయని తెలిపింది.

## పలు చెరువులను సందర్శించిన ప్రభుత్వ విప్ బీర్ల...







**ఆలేరు సెప్టెంబర్ 12. (అఖండ భూమి న్యూస్):** గురువారం నాడు కురిసిన భారీ వర్షాలతో అనేక చెరువుల నుండి, లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న ప్రభుత్వ విప్ , ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలం లోని పలు గ్రామాల చెరువులను, మత్తడిలను పరిశీలించారు. మండలంలోని మందనపల్లి, టంగుటూరు, సాయిగూడెం గ్రామాల చెరువులు, మత్తడిలను సందర్శించారు. సాయిగూడెం నుండి మందనపల్లి గ్రామాల మధ్యలో ఉన్న కెనాల్ నుండి ఫీడర్ ఛానల్ కాలువను కూడా సందర్శించి ప్రారంభించారు. ఈ కెనాల్ నుండి మందనపల్లి చెరువును నింపుకోవడం జరుగుతుందని అన్నారు, పెద్ద కాల్వ నుండి ఎలాంటి కాలువలు లేనందున వర్షం వల్ల నిలిచిన నీరు ఎక్కడికక్కడే కాలువలలో నిలిచిపోవడం జరుగుతుందని చెప్పారు. ఈ పీడర్ ఛానల్ తీయడం ద్వారా కాలువలో నిల్వ ఉన్న నీరు చెరువులోకి చేరుతుందని తెలిపారు. తద్వారా మందనపల్లి, సాయి గూడెం, కందిగడ్డ తండా టంగుటూరు, శారాజిపేట రైతుల భూములకు నీళ్లు అందుతాయని చెప్పారు. చెరువు నిండి అలుగు పోయడం ద్వారా కొల్లూరు చెరువు కూడా నిండుతుందని తెలిపారు.. అదేవిధంగా టంగుటూరు పెద్ద చెరువు ఇంకా ఎక్కువ శాతం నీటిని విడుదల చేయాలని తద్వారా టంగుటూరు చెరువు కూడా నిండుతుందని చెప్పారు. కింద ఉన్న చెరువులు కూడా నిండుతాయని బీర్ల అయిలయ్య చరవాణి ద్వారా అధికారులతో మాట్లాడి ఆదేశాలు జారిచేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

అఖండ భూమి
శనివారం 13-09-2025

## గిగా వర్కర్లు, వ్యక్తిగత అవసరాల కోసం ఓలా ఎలక్ట్రిక్ నాలుగు స్కూటర్లు ఇవీ డిటెయిల్స్



ప్రముఖ ఎలక్ట్రిక్ టూవీలర్స్ తయారీ సంస్థ ఓల ఎలక్ట్రిక్ మార్కెట్లోకి గిగ్, ఎస్1 జడ్ శ్రేణిలో కొత్త స్కూటర్లను తీసుకొచ్చింది. గిగ్ శ్రేణిలో ఓలా గిగ్ , ఓలా గిగ్ం స్కూటర్లు ఉన్నాయి. ఓలా గిగ్ స్కూటర్ రూ.39,999 (ఎక్స్ షోరూమ్), ఓలా గిగ్ ం స్కూటర్ రూ.49,999 (ఎక్స్ షోరూమ్) గా నిర్ణయించింది. ఇక ఎస్1 జడ్ శ్రేణిలో ఎస్2 జడ్, ఎస్1 జడ్ం స్కూటర్లు ఉన్నాయి. ఎస్1 జడ్ స్కూటర్ ధర రూ.59,999 (ఎక్స్ షోరూమ్), ఎస్1 జడ్ం స్కూటర్ ధర రూ.64,999 (ఎక్స్ షోరూమ్)లకు లభిస్తాయి. ఆసక్తి గల వారు రూ.499 చెల్లించి బుక్ చేసుకోవచ్చునని ఓలా ఎలక్ట్రిక్ వెల్లడించింది. వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి గిగ్ శ్రేణి స్కూటర్లు, మే నెల నుంచి ఎస్1 జడ్ శ్రేణి స్కూటర్ల డెలివరీ ప్రారంభం కానున్నాయి. ఓలా గిగ్ స్కూటర్ ని గిగా వర్కర్ల కోసం ఓలా ఎలక్ట్రిక్ ఆవిష్కరించింది. తక్కువ దూరం ప్రయాణించడానికి వీలుగా ఈ స్కూటర్ డిజైన్ చేసింది. 1.5 కిలోవాట్ల రిమూవల్ బ్యాటరీతో వస్తున్న ఈ స్కూటర్.. సింగిల్ చార్జింగ్ తో 112 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. గరిష్టంగా గంటకు 25 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. బీ2బీ కొనుగోళ్లకు, రెంటల్ అవసరాలకు అందుబాటులో ఉంటుంది. దూర ప్రయాణాలు చేసే గిగ్ వర్కర్ల కోసం ఓలా గిగ్ం తీసుకొచ్చింది ఓలా ఎలక్ట్రిక్. 1.5 కిలోవాట్ల డ్యుయల్ బ్యాటరీ ప్యాక్‌తో వస్తున్న ఈ స్కూటర్ సింగిల్ చార్జింగ్ తో 81 కి.మీ దూరం, రెండు బ్యాటరీలతో 157 కి.మీ దూరం ప్రయాణించవచ్చు. ఈ స్కూటర్ కూడా బీ2బీ కొనుగోళ్ల కోసం, రెంటల్స్ కోసం అందుబాటులోకి తేనున్నది. తక్కువ ధరకే పర్సనల్ అవసరాల కోసం డిజైన్ చేసిన స్కూటర్ ఓలా ఎస్1 జడ్. 1.5 కిలోవాట్ల డ్యుయల్ బ్యాటరీలతో వస్తున్నది. సింగిల్ బ్యాటరీతో 75 కి.మీ, రెండు బ్యాటరీలతో 146 కి.మీ దూరం ప్రయాణిస్తుందీ స్కూటర్. గరిష్టంగా గంటలకు 70 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. ఎల్సీడీ డిస్ ప్లే, ఫిజికల్ కీ కూడా ఉంటాయి. పర్సనల్, వాణిజ్య వినియోగానికి రూపొందించిన స్కూటర్ ఓలా ఎస్1 జడ్ం. 1.5 కిలోవాట్ల డ్యుయల్ బ్యాటరీతో వస్తున్నది. ఐడీసీ రేంజీ 75 కి.మీ దూరం, రెండు బ్యాటరీలతో 146 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. గరిష్టంగా గంటకు 70 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. ఫిజికల్ కీ, ఎల్సీడీ డిస్ ప్లే కూడా ఉంటాయి. ఇంటి అవసరాల కోసం ఓలా ఎలక్ట్రిక్ 'పవర్ పాడ్' తెచ్చింది. దీని సాయంతో ఓలా పోర్టబుల్ బ్యాటరీని ఇన్వర్టర్‌లా వినియోగించుకోవచ్చు. 1.5 కిలోవాట్ల బ్యాటరీ సాయంతో 5 ఎల్ఈడీ బల్బులు, మూడు సీలింగ్ ఫ్యాన్లు, ఒక టీవీ, ఒక మొబైల్ ఫోన్, ఒక వై-ఫై రూటర్ మూడు గంటలు వాడుకోవచ్చు.. విద్యుత్ సరఫరా కొరత ఉన్న వారికి ఉపయుక్తంగా ఉంటుందని ఓలా ఎలక్ట్రిక్ తెలిపింది. ఓలా ఎలక్ట్రిక్ పవర్ పాడ్ రూ.9,999లకు లభిస్తుంది.

## శాంసంగ్ బంపరాఫర్ రూ.33,999లకే గెలాక్సీ ఎస్23 ఎఫ్ఈ



దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్స్ మేజర్ శాంసంగ్ తన శాంసంగ్ గెలాక్సీ ఎస్23 ఎఫ్ఈ ఫోన్‌పై భారీ డిస్కౌంట్ అందుబాటులోకి వచ్చింది. ఈ నెల 29తో ముగియనున్న ఫ్లిప్‌కార్ట్ బ్లాక్ ఫ్రైడే సేల్ లో 60 శాతం డిస్కౌంట్‌పై అసాధారణ ఫీచర్లు, పెర్ఫార్మెన్స్ గల శాంసంగ్ గెలాక్సీ ఎస్23 ఎఫ్ఈ ఫోన్ విక్రయిస్తోంది. ఈ ఫోన్ లాంచింగ్ ధర రూ.84,999. కాగా, ఫ్లిప్ కార్ట్ ద్వారా రూ.33,999లకే లభిస్తుంది. మీరు కొత్త స్మార్ట్ ఫోన్ కొనుగోలు చేయాలనుకుంటే.. టాప్ హై ఎండ్ ఫోన్- శాంసంగ్ గెలాక్సీ ఎస్23 ఎఫ్ఈ ఫోన్ తక్కువ ధరకే సొంతం చేసుకోవచ్చు. దీనికి అదనంగా ఫ్లిప్ కార్ట్ యాక్సిస్ బ్యాంకు క్రెడిట్ కార్డు ద్వారా శాంసంగ్ గెలాక్సీ ఎస్23 ఎఫ్ఈ ఫోన్ కొనుగోలు చేస్తే ఐదు శాతం అన్ లిమిటెడ్ క్యాష్ బ్యాక్ పొందొచ్చు. ఎక్స్చేంజ్ ఆఫర్ కింద రూ.26 వేల వరకూ ధర తగ్గింపు పొందొచ్చు. శాంసంగ్ గెలాక్సీ ఎస్23 ఎఫ్ఈ ఫోన్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 6.4 అంగుళాల ఎఫ్‌హెచ్‌డీ ం డైనమిక్ అమోలెడ్ 2ఎక్స్ డిస్ ప్లే, ట్రిపుల్ రేర్ కెమెరా సెటప్ %-% 50 మెగా పిక్సెల్ వైడ్ కెమెరా, 12 మెగా పిక్సెల్ అల్ట్రావైడ్ కెమెరా, 8 మెగా పిక్సెల్ టెలిఫోటో కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 10 మెగా పిక్సెల్స్ కెమెరా ఉంటాయి. 50-మెగా పిక్సెల్ కెమెరా 3ఎక్స్ ఆప్టికల్ జూమ్ కలిగి ఉంటుంది. శాంసంగ్ నైటోగ్రఫీ మద్దతుతో అడ్వాన్స్డ్ డిజిటల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ (వీడీఐఎస్), ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ (ఓఐఎస్) లతో కూడిన కెమెరా సిస్టమ్ ఉంటుంది. శాంసంగ్ గెలాక్సీ ఎస్23 ఎఫ్ఈ ఫోన్ ఎక్స్ నోస్ 2200 ఎస్వోసీ ప్రాసెసర్ కలిగి ఉంటుంది. 8 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ, 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ కలిగి ఉంటుంది. 25 వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 4500 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ ఉంటుంది. కేవలం 30 నిమిషాల్లో 50 శాతం చార్జింగ్ అవుతుంది. 5జీ, బ్లూటూత్ 5.3, ఎన్ఎఫ్‌సీ, జీపీఎస్, వైర్ లెస్ పవర్ షేర్ కనెక్టివిటీ కలిగి ఉంటుంది.

## ఫలితంపై చింత వద్దు



**సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** పనిపై శ్రద్ధే ముద్దు మనిషి జీవితం కోర్కెల పుట్ట కోరికలు ఎంపికలు ప్రయత్నాలు తృప్తి వీటి మధ్యే జీవిత చక్రం తిరుగుతుంది కోరికల సాధనకు మనిషి పనిచేస్తాడు చేసే పనిని ప్రేమించాలి చేసే పనిని ఆస్వాదించాలి ఫలితం పై చింతవద్దు పని పై శ్రద్ధే ముద్దు గెలుపు ఓటముల పై ఆలోచించకుండా పనిపై దృష్టి పెట్టండి శ్రద్ధ అంకితభావం విజయ తీరాలకు చేర్చుతాయిజి మనిషి జీవితంలో సాధించే విజయాలు సకాలంలో సరైన నిర్ణయాలు తీసుకునే శక్తి సామర్థ్యాల పై ఆధారపడి ఉంటుంది మనం పొందే ఆనందం ఫలితాల గురించి పట్టించుకోకుండా పనిని ఆస్వాదించే స్వభావం పై ఆధారపడి ఉంటుంది సాకులు వెతకద్దు సంకల్పమే మన ఆయుధం కావాలి కార్యాచరణే మార్గం కావాలిజి పనిలో తరించాలి ప్రగతి సాధించాలి పనిని మొదలు పెట్టినపుడుజి నాకే ఎందుకిలా జరుగుతుంది అని బాధపడుతూ కూర్చోకండి కుదేలై పోకండి సమస్యలు మనకు ఎలాంటి కర్తవ్యాన్ని బోధిస్తున్నాయోజి చూడాలి మనలో మనమే ప్రశ్నించుకోవాలి పరిష్కారంపై స్పష్టత వస్తుంది ప్రతి సమస్య మనకు విలువైన పాఠాన్ని నేర్పుతుంది పాఠమే మనకు గుణపాఠం అవుతుంది నేదునూరి కనకయ్య అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం ఇండిపెండెంట్ జర్నలిస్టు కాలమిస్ట్ రచయిత అధ్యక్షులు థింకర్స్ ఫోరం మాజీ కరెస్పాండెంట్ జస్టిస్ కుమారయ్య లా కాలేజీ కరీంనగర్ కరీంనగర్9440245771

## షాపూర్ లో ఆయుష్ ఉచిత హోమియోపతి వైద్య శిబిరం

-హైదరాబాద్ జె ఎస్ పి ఎస్ ప్రభుత్వ హోమియోపతి వైద్య బృందంతో..

-219 మందికి వివిధ రకాల పరీక్షలు, మందుల పంపిణీ..




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, నియోజకవర్గం నందిపేట్ మండలం షాపూర్ గ్రామంలో ఆయుష్ గ్రామ్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వ శాఖ, ఆయుష్ శాఖ డైరెక్టర్ డాక్టర్ శ్రీకాంత్ బాబు, రాష్ట్ర ఆయుష్ గ్రామ్ నోడల్ అధికారి డాకర్ లింగరాజు, వరంగల్ ఆర్ డి డి డాక్టర్ ప్రమీల దేవి ఆదేశాల మేరకు హైదరాబాద్ జె ఎస్ పి ఎస్ ప్రభుత్వ హోమియో వైద్య కళాశాల బృందంతో శుక్రవారం ఉచిత హోమియో వైద్య శిబిరం, ఆరోగ్య యోగ, పౌష్టిక ఆహారం తీసుకోవాలని గర్భిణీ స్త్రీలకు అవగాహన, అంగన్వాడి కేంద్రం పిల్లలకు పాలు, గుడ్లు పెట్టాలని సూచించి హెల్త్ స్క్రీనింగ్ టెస్టులు చేశారు. పాఠశాల విద్యార్థులకు యోగ ఆసనాలు వేయించి యోగ వలన జరిగే లాభాలపై అవగాహన కల్పించారు, వర్షాకాలం సంభవించే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించినట్లు క్యాంప్ ఇంచార్జ్ డాక్టర్ ప్రవీణ్ తెలిపారు. ఈ శిబిరంలో 219 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ ఉచిత హోమియో క్యాంపులో క్యాంపు కోఆర్డినేటర్ డాక్టర్ జార్జ్, వైద్యులు శ్రీకాంత్, అనిల్, ప్రీతం, సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీవాణి, డాక్టర్ నీలిమ, పీజీ, సీనియర్, జూనియర్ వైద్యులు, ఆయుష్ ఫార్మసిస్టులు ఉమా ప్రసాద్, వింధ్యారాణి, పారా మెడికల్ సిబ్బంది పోశెట్టి, బిక్షపతి యోగా శిక్షకులు పాల్గొన్నారు, శిబిరాన్ని ఎంపీడీవో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయుష్ విభాగం వారు వైద్య శిబిరాన్ని విజయవంతం చేసిన గ్రామ వి డి సి సభ్యులు లింబాగౌడ్, అశోక్, మాజీ సర్పంచ్ మురళి లకు ధన్యవాదాలు తెలిపారు.

## జీవన శైలి మార్పుతో మోకాళ్ళ నొప్పులకు వైద్య చికిత్స: డాక్టర్ నెక్కంటి




**కాకినాడ సెప్టెంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** ఆరోగ్యవంతమైన ఆహారం, వ్యాయామం మరియు జీవనశైలి మార్పులతో కీళ్ల ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడానికి ఎక్కువ అవకాశం ఉందని ఎం ఎన్ ప్రిసిషన్ క్లినిక్ అధినేత డాక్టర్ మాధవ్ నెక్కంటి అన్నారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ సమావేశం శుక్రవారం సాయంత్రం క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మోకాళ్ళ నొప్పులు- వైద్యం అనే అంశంపై డాక్టర్ మాధవ్ నెక్కంటి విశ్లేషణాత్మకమైన ప్రసంగాన్ని చేస్తూ అనేక వైద్య సూచనలను అందించారు. మోకాళ్ళకు బలాన్ని ఇచ్చే వ్యాయామము ముఖ్యంగా కండరాలను బలోపేతం చేసే విధంగా ఉండడం వల్ల ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. నీటిలో చేసే వ్యాయామము, నడక వంటివి కీళ్లపై ఒత్తిడిని తగ్గించి వాటి కదలికలను మెరుగుపరుస్తాయి అన్నారు. మోకాళ్లపై అధిక పరువు పడటం వల్ల అనేక సమస్యలు ఉత్పన్నమయ్యే ప్రమాదం ఉందని దానికి వైద్యుల సలహా తీసుకోవడం ద్వారా ఆ సమస్య నుండి ఎదుర్కొనేందుకు ఎక్కువ వీలుంటుంది అన్నారు. బరువు నియంత్రించే చర్యలు వైద్యుల సూచనలతో చేపట్టడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని డాక్టర్ మాధవ్ నెక్కంటి అన్నారు .మోకాళ్ళ సమస్యకు కారణాన్ని తెలుసుకోవడానికి అత్యాధుక వైద్య విధానం అందుబాటులోకి వచ్చిందని వైద్యు డి నిసంప్రదించడం ద్వారా ఆ సమస్య నుండి అధికమించేందుకు ఆస్కారం ఉందని అన్నారు. మోకాళ్ళ నొప్పులను అశ్రద్ధ చేయడం ద్వారా భవిష్యత్తులో నడక మాట ఎలా ఉన్నా కూర్చోవడానికి కూడా ఎంతో కష్టపడాల్సి వస్తుందని ఆయన వివరించారు .వంశపారంపర్యంగా వచ్చే లక్షణాలు కూడా ఈ వ్యాధిలో గుర్తించడం జరిగిందన్నారు. మందుల వాడకంతో సమస్య పరిష్కారం కానీ ఎడల ఇంజక్షన్ మరియు శాస్త్ర చికిత్స ద్వారా నయం చేసే అవకాశం ఉందని ఆ విధానం వైద్యుల సిఫారసుతో మాత్రమే చేయాల్సి ఉంటుందన్నారు. మోకాళ్ళ అరుగుదల గురించి తెలుసుకొని వాటికి ప్రత్యామ్నాయాన్ని వైద్యుల సూచనలతో చేపట్టిన తక్కువ సమయంలోనే ట్రీట్మెంట్ అందించడానికి ఎంతో వీలుంటుంది అన్నారు. వయస్సు మరియు జెనెటిక్స్ ద్వారా కూడా ఈ వ్యాధి వచ్చేందుకు అవకాశం ఉందని, ఊబకాయం కూడా ప్రధాన కారణమని డాక్టర్ మాధవ్ నెక్కంటి అన్నారు. ఈ అంశంపై ప్రత్యేక క్లినిక్ ను నిర్వహిస్తున్నామని ప్రజలు ఈ సమస్యను వివరించి పరిష్కారం పొందవచ్చని డాక్టర్ మాధవ్ నెక్కంటి అన్నారు( సెల్ నెంబర్ 96664 57777) సమస్య చిన్నదిగా కనిపించినప్పటికీ వాటి ప్రభావం మొత్తం దేహంతో పాటు జీవన విధానంపై కూడా ఉంటుందని డాక్టర్ నెక్కంటి మాధవ చెప్పారు.ఇటువంటి అంశాలపై రోటరీ వంటి అంతర్జాతీయ సంస్థ సదస్సులు నిర్వహించడం ప్రజా ఆరోగ్య పట్ల ఉన్న అంకిత భావాన్ని చాటుతోందని డాక్టర్ మాధవ్ అన్నారు.కార్యక్రమంలో కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ సాన ,కోశాధికారి ఉదయ చక్రవర్తి వేదికపై ఆసీనులయ్యారు .అనంతరం డాక్టర్ మాధవ్ నెక్కంటిని ఘనంగా సత్కరించారు .సభ్యులు అడిగిన సందేహాలకు విశ్లేషణాత్మకమైన వివరణను డాక్టర్ మాధవ్ ఇచ్చారు. కార్యక్రమంలో ముంజులూరి విశ్వేశ్వరరావు లంక సాయిబాబు హరిహత్తకుమార్ మాజేటి పవన్ టేకుమూడు సూర్యనారాయణ సత్తి రవి రెడ్డి వై ఉమామహేశ్వరరావు కే శ్రీధర్ ఎం రవీంద్రనాథ్ రెడ్డి కుమార్ చిరంజీవి రెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.

## గోల్డ్ లవర్స్‌కు గోల్డెన్ న్యూస్ భారీగా తగ్గిన బంగారం ధర తులం ఎంతంటే



బంగారం ధరలు మళ్లీ తగ్గుముఖం పట్టాయి. గత మూడు రోజులుగా భారీగా తగ్గుతున్నాయి. గోల్డ్ లవర్స్‌కి ఇది నిజంగానే గోల్డెన్ న్యూస్ అండీ..! మరి లేట్ ఎందుకు హైదరాబాద్‌లో తులం బంగారం ఎంతుందంటే. బంగారం ధరలు మళ్లీ తగ్గుముఖం పడుతున్నాయి. ఆ మధ్య ఆల్‌టైమ్ హై రికార్డులతో హోరెత్తించినా.. ఆ తర్వాత వరుసగా క్షీణించాయి. కానీ తిరిగి పరుగులు పెట్టిన గోల్డ్ రేట్లు.. ఇప్పుడు పతనం దిశగా సాగుతున్నాయి. వరుసగా మూడు రోజుల నుంచి బంగారం ధరలు భారీగా తగ్గుముఖం పడుతున్నాయి. 24 క్యారెట్ల బంగారంపై సుమారు రూ. 2410 మేరకు తగ్గింది. నిన్నటితో పోలిస్తే 10 గ్రాముల బంగారం ధర కూడా స్వల్పంగా తగ్గింది. అటు వెండి ధరలు కూడా గత మూడు రోజుల్లో రూ. 2600 మేరకు తగ్గాయి. హైదరాబాద్‌లో పది గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 77వేల 230 రూపాయలు పలుకుతోంది. అలాగే, 22 క్యారెట్ల గోల్డ్ రేట్ 70వేల 790గా ఉంది. ఇక, వెండి ధర కూడా తగ్గి.. ప్రస్తుతం కిలో వెండి 97వేల 900 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయంటే.. ఢిల్లీలో పది గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 77,380గా ఉండగా.. 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ. 70,940గా ఉంది. అటు ముంబై, కోల్‌కతా, బెంగళూరు, చెన్నైలో పది గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 77,230గా ఉండగా.. 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ. 70,790గా కొనసాగుతోంది. కాగా, ఈ ధరలు బుధవారం ఉదయం ఆరు గంటలకు నమోదైనవిగా గమనించగలరు. బంగారం కొనుగోలు చేసే ముందు ఒకసారి ధరలు చెక్ చేసుకోవడం బెటర్. ఇక లేటెస్ట్ బంగారం ధరలను తెలుసుకోవడానికి, మీరు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

## వార్తలు రాస్తే షాపులు తగలబెట్టేస్తారా.. జర్నలిస్టులకు రక్షణ లేదా..?

-భీమ్గళ్ బాబాపూర్ లో దారుణం..

-జర్నలిస్టు వార్తలు రాస్తే షాపులు తగలబెట్టిన వైనం..?

-వార్తలు రాస్తే టార్గెట్ చేస్తారా..

వార్తలు రాసే స్వేచ్ఛ లేదా..?

-ఒక జర్నలిస్టుకు ఇలా జరిగితే, సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రజా ప్రశ్న..?

-పోలీస్ వ్యవస్థ నిద్దరో తుందా ప్రశ్నిస్తున్న ప్రజలు..








**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ సెప్టెంబర్ 12: (అఖండ భూమి న్యూస్)** ఆర్మూర్, నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలం బాబా పూర్ గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున ఉలిక్కిపడే సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే భీమ్గల్ మండలం బాబా పూర్ గ్రామానికి చెందిన సదాశివ్ జిల్లా భారతి ఛానల్ లో పనిచేస్తూ గ్రామంలో మూడు షట్టర్లలో హోల్ సేల్ షాప్ డీలర్ గా చేస్తున్నాడు. జర్నలిస్ట్ వృత్తి రీత్యా నిషేధిత మట్కా పై వార్తలు పెట్టడంతో పోలీసులు మట్కా ఏజెంట్ల పై కేసులు నమోదు చేశారు. దీంతో అదే గ్రామానికి చెందిన జంగిటి నరేష్ సదాశివ్ పై కక్ష గట్టి గత కొన్ని నెలల నుండి వేధిస్తూ హాని తల పెట్టాలని ప్రయత్నిస్తున్నాడు. ఈనెల 10న అక్రమంగా మద్యం అమ్ముతున్న కేసులో నరేష్ ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ వార్త కవర్ చేసినందుకు ఇది కూడా సదాశివ్ చేసి ఉంటాడని నరేష్ అనుమానపడ్డాడు.

-జర్నలిస్టు దుకాణాలను తగలబెట్టేశారు..జర్నలిస్టు సదాశివ్ కు సంబంధించిన దుకాణాలను శుక్రవారం తెల్లవారుజామున గుర్తు తెలియని దుండగులు తగలబెట్టేశారు. జంగిటి నరేష్ వార్తలు పెట్టడంతో దుకాణాలను తగలబెట్టేసినట్లు బాధితుడు సదాశివ్ అనుమానం వ్యక్తం చేస్తూ శుక్రవారం భీంగల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. జిల్లా పోలీసు యంత్రాంగం, అధికారులు స్పందించి విచారణ చేసి షాపులకు నిప్పంటించిన దుండగులపై చర్యలు తీసుకుని, నష్టపరిహారం చెల్లించే విధంగా చూడాలని బాధితుడు సదాశివ్ కోరుతున్నాడు.

**-సామాన్యుల పరిస్థితి ఏంటి..?**

ఒక బాధ్యతగల జర్నలిస్టుపై దుండగులు కక్షగట్టి దాడులు చేస్తే ఇక సామాన్యుల పరిస్థితి ఏంటని భీంగల్ మండలం తో పాటు బాబాపూర్ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. వృత్తిపరంగా వార్తలు రాస్తే దాడులు చేయడం సమంజసం కాదని జర్నలిస్టులు ఖండిస్తున్నారు. షాపులను తగలబెట్టిన వారిపై కేసులు నమోదు చేసి బాధితుడు సదాశివ్ కు న్యాయం చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని జర్నలిస్టులు హెచ్చరిస్తున్నారు.

## ఆ రాష్ట్ర ప్రజలకు నో ట్యాక్స్ ఎందుకో తెలుసా




భారతదేశంలో నిర్ణీత ఆదాయం దాటాక ఆదాయపు పన్ను చెల్లించడం అనేది పౌరుల ప్రాథమిక బాధ్యతగా ఉంటుంది. అయితే భారతదేశంలో ఓ రాష్ట్రం ప్రజలు అసలు ట్యాక్స్ చెల్లించాల్సిన అవసరం లేదని మీకు తెలుసా? అవును మీరు విన్నది నిజమే. సిక్కిం రాష్ట్ర ప్రజలు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. అయితే వీరికి ఆ మినహాయింపు ఎందుకు ఇచ్చారో? మరిన్ని వివరాలను తెలుసుకుందాం. భారతదేశంలోని సిక్కిం రాష్ట్రం ఏకైక పన్ను రహిత రాష్ట్రంగా ఉంది. ఇక్కడ నివాసితులు ఆర్టికల్ 371(ఎఫ్) ప్రకారం పూర్తి ఆదాయపు పన్ను మినహాయింపును పొందుతారు. 1975లో భారతదేశంతో రాష్ట్ర విలీన ఒప్పందం ప్రకారం ఏర్పాటైన ఈ పన్ను రహిత స్థితి దాని పౌరులకు గణనీయమైన ఆర్థిక ప్రయోజనాలను అందిస్తుంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 371(ఎఫ్), ఆదాయపు పన్ను చట్టం, 1961లోని సెక్షన్ 10(26ఏఏఏ) సిక్కింనకు సంబంధించిన పన్ను-రహిత స్థితిని కాపాడుతుంది. సిక్కిం నివాసితులు ఆదాయపు పన్ను నుంచి పూర్తిగా మినహాయింపు వస్తుంది. సిక్కిం సబ్జెక్ట్స్ రెగ్యులేషన్, 1961 ప్రకారం సిక్కిమీస్‌గా గుర్తించిన వ్యక్తులకు సెక్యూరిటీలు, డివిడెండ్‌లపై వడ్డీతో సహా అన్ని ఆదాయాలకు వర్తిస్తుంది. సాధారణంగా భారతదేశం అంతటా వ్యక్తులు వారి ఆదాయం నిర్దిష్ట పరిమితిని మించి ఉంటే తప్పనిసరిగా ఆదాయపు పన్ను చెల్లించాలి. దేశంలోని ఇతర ప్రాంతాల మాదిరిగా కాకుండా సిక్కిం నివాసితులు కోట్ల రూపాయల్లో ఆదాయం వారికి ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు ఉంటుంది. ఆదాయపు పన్ను చట్టం సిక్కిమీస్ నివాసితులకు మినహా అర్హులైన వ్యక్తులు ప్రతి ఏడాది జూలై 31లోపు ఆదాయపు పన్ను రిటర్న్లు దాఖలు చేయాలి. ఆదాయపు పన్ను లేకపోవడం వల్ల ప్రజలు పొదుపులు, పెట్టుబడులను వైపు మళ్లుతారని నిపుణులు చెబుతున్నారు. సిక్కిం రాష్ట్రానికి ఈ ప్రత్యేక హోదా పెట్టుబడులను ఆకర్షిస్తుంది. ఆర్థిక వృద్ధిని ప్రోత్సహిస్తుంది. పర్యాటకం, వ్యవసాయం, చిన్న వ్యాపారాలు వంటి రంగాలకు ప్రయోజనం చేకూరుస్తుంది. మినహాయింపు స్థానిక ఆర్థిక వ్యవస్థకు మద్దతివ్వడమే కాకుండా సిక్కింను పెట్టుబడి అనుకూల ప్రాంతంగా నిలబెట్టింది.సిక్కిం పన్ను-రహిత స్థితి, చారిత్రక ఒప్పందాల ద్వారా వచ్చింది. అలాగే చట్టపరమైన నిబంధనల ద్వారా బలోపేతం అయ్యిందని నిపునులు వివరిస్తున్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559